



# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

గురువారం 17, జూలై, 2025





- వైన్ షాపుల్లో అధిక ధరకు జోరుగా మద్యం విక్రయాలు..
- మామూలుగా తీసుకుంటున్న ప్రొబిషనరీ ఎక్సైజ్ శాఖ.?.
- ఖమ్మం జిల్లా వరంగల్ క్రాస్ రోడ్ లో వైన్స్ షాపుల్లో ఎమ్మార్పీ ధరల కంటే అదనంగా వసూళ్లు..
- ప్రశ్నిస్తే పొలిటికల్ పవర్ చూపుతామంటున్న సదర్ వైన్స్ షాపు యజమానులు..?

# నో రూల్స్...

వివరాలు 2 లో..

ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్ :

మాకు నో రూల్స్... మేము చెప్పిందే వేదం...మేము చేసేదే వ్యాపారం... బాటిల్ పైన ఉన్న ధర కంటే అదనంగానే తీసుకుంటాం ప్రశ్నించారా... సరే సరి.. పొలిటికల్ పవర్తో మేమేంటో చూపిస్తాము అని కొంతమంది వైన్ షాప్, బెల్ట్ షాప్ యజమానులు బాహాటంగానే వినియోగ దారులకు చుక్కలు చూపిస్తున్నారు.. ఖమ్మం జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న వరంగల్ క్రాస్ రోడ్ లో కొన్ని వైన్ షాప్ ల యజమానులు, బెల్ట్ షాపులు ఒక్కో బాటిల్ పైన 30 నుంచి 50 రూపాయలు వరకు అదనంగా వసూలు చేసి వినియోదారుల నడ్డి విరుస్తున్నారు.. ఆ నోట ఈ నోట, పత్రికల్లో కథనాలు వస్తున్నప్పటికీ చలనం లేని ప్రొబిషనరీ ఎక్సైజ్ శాఖ మామూలుగానే తీసుకుంటుందనే విమర్శలు లేకపోలేదు.





## విద్యార్థులకు శాపంగా మారిన రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు



- ఫీజురియంబర్స్మెంట్ అందని ద్రాక్షేనా
- ఫీజు బకాయిలు స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ కోసం రోడ్డెక్కిన విద్యార్థులు
- ఫీజులు విడుదల చేయకపోతే చదువులు కొనసాగేదెలా

7లో..



- ఒకరి చెక్కుమరొకరు ట్రాన్స్ఫర్
- సెల్ లో మెసేజ్ చూసి అవాక్కైనా ఖాతాదారుడు
- 2021 చెక్ బుక్కును 2025లో మార్చిన మరో ఖాతాదారుడు

## ఫోర్జరీ సంతకంతో

# నగదు బదిలీ...

కల్లూరు జూలై 16( సూర్య న్యూస్) : ఫోర్జరీ సంతకంతో నగదు బదిలీ అయిన సంఘటన కల్లూరు యూనియన్ బ్యాంకు లో జరిగింది. ఒకరి చెక్ ను ఇంకొక వ్యక్తి వేరే ఖాతాలోకి ఫోర్జరీ చేసి మళ్లించిన సంఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం లింగాల గ్రామానికి చెందిన కట్టా వెంకటేశ్వరరావు పేరుతో ఉన్న చెక్కును, ఉద్దేశపూర్వకంగా పక్కనే ఉన్న అదే గ్రామానికి చెందిన మరో కట్టా వెంకటేశ్వరరావు బ్యాంకులో చెక్ ఫోర్జరీచేసి 89 వేల రూపాయలను కట్టా మల్లేశ్వరి అకౌంట్లోకి సంతకం ఫోర్జరీ చేసి ట్రాన్స్ఫర్ చేయించాడు బాధితుడు వెంకటేశ్వరరావు ఆవేదన వ్యక్తంచేశారు. గత 25 సంవత్సరాల నుండియూనియన్ బ్యాంకులో అకౌంట్ కలిగి లావాదేవీ నిర్వహిస్తున్నానని తెలిపారు.

2లో



బాధితుడు కట్టా వెంకటేశ్వరరావు




## మహిళలను కోటీశ్వరులను చేయడమే

# ప్రభుత్వ లక్ష్యం...



2లో

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)- మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. అశ్వరావుపేట నియోజకవర్గ పరిధిలో దమ్మపేట మండలంలోని దమ్మపేట గ్రామంలో గిరిజన జూనియర్ కళాశాల మైదానంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం నుండి అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో అన్నపురెడ్డిపల్లి, అశ్వరావుపేట, దమ్మపేట, చంద్రుగొండ, ములకలపల్లి మండలాల మహిళా స్వయం శక్తి సంఘాలకు ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

- ఇది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం..
- ఇందిరమ్మ పాలనలో పేదల ఆశలకు నిజమైన భరోసా..
- మహిళా స్వయం శక్తి సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ...
- ఇందిరా మహిళా శక్తి సంబరాల సభ
- పాల్గొన్నమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## కేటీఆర్ను మర్యాదపూర్వకంగా కలిసిన కాపు సీతాలక్ష్మి, కృష్ణ




4లో

# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం...





మొదటి పేజీ తరువాయి

అనంతరం కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన సభకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, మహిళా శిశు సంక్షేమ, వయోవృద్ధుల శాఖ అధికారిణి స్వర్ణలత లేనినా అశ్వరావుపేట నియోజకవర్గపరిధిలో మహిళా స్వయం శక్తి సంఘాలు, అంగన్వాడి కేంద్రాల ద్వారా మహిళల అభ్యున్నతకి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు మహిళలకు అందిస్తున్న ప్రోత్సాహకాల గురించి వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళల సాధికారత కోసం ప్రభుత్వం చారిత్రక నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. వడ్డీ లేని రుణాలు తో పాటు, మహిళల కోసం ప్రత్యేకంగా తీసుకువచ్చిన బీమా భద్రత పథకాలు, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, సబ్సిడీ బియ్యం వంటి పథకాలు నిజమైన సంక్షేమ పాలనకు నిదర్శనమని తెలిపారు.గత ప్రభుత్వం పాలనలో ఎనిమిది లక్షల కోట్ల అప్పు తెచ్చి కాలేశ్వరం, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి ప్రాజెక్టులు ఎంతో అద్భుతం అని చెప్పిన అవి ఏ పేదవాడికి ఉపయోగపడలేదని, పేదల జీవితాల్లో అసలు మార్పే రాలేదన్నారు. ఏ రాష్ట్ర ప్రభుత్వము చేయని విధంగా ప్రజల దీవెనలతో ఈ రోజు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఆడబిడ్డలకు భరోసా ఇచ్చే ప్రభుత్వంగా రూపాంతరం చెందిందన్నారు.గత ప్రభుత్వం రూ 3075 కోట్లు పావలా వడ్డీకి సంబంధించిన బకాయిలు చెల్లించలేదని, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకూ రూ 865 కోట్లు పావల వడ్డీ కింద మహిళా సంఘాల ఖాతాల్లో జమ చేశామన్నారు. అదేవిధంగా, మహిళా సభ్యుల బీమా పథకాన్ని పునరుద్ధరించి, సహజ మరణానికి రూ.2 లక్షలు, ప్రమాద మరణానికి రూ.10 లక్షల బీమా భద్రత కల్పించినట్లు చెప్పారు.గత పాలనలో 18, 60 ఏళ్ల వయస్సులో మాత్రమే మహిళా స్వయం శక్తి సంఘాల్లో సభ్యత్వం ఉండేదని, ఇప్పుడైతే 15, 65 ఏళ్ల మహిళలు సభ్యులయ్యే అవకాశం కల్పించినట్లు మంత్రి తెలియజేశారు. ఇది లక్షలాది మంది మహిళలకు లబ్ధి చేకూరుస్తుందని చెప్పారు.పేదలకు ఇళ్ల నిర్మాణం ప్రధాన ప్రాధాన్యతగా తీసుకున్న ప్రభుత్వం మొదటి విడతలో అశ్వరావుపేట నియోజకవర్గానికి 4,500 ఇళ్లను మంజూరు చేసిందన్నారు. రాబోయే మూడున్నర సంవత్సరాల్లో రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా ముందుకు సాగుతామని వెల్లడించారు.అలాగే, మహిళల అభివృద్ధికి దోహదపడేలా వెయ్యి సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంకుల నిర్వహణ, మహిళా సంఘాల పేరుపై బస్సుల కొనుగోలు వంటి ఆవిష్కరణాత్మక చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ఈ ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యమని మంత్రి తెలిపారు.గత ప్రభుత్వం పేదవాడి పొట్ట నింపుకునే తెల్ల కార్డు ఇవ్వడం మర్చిపోతే ఈనాటి ఇందిరమ్మ ప్రభుత్వం రేషన్ కార్డ్ మాత్రమే కాకుండా దొడ్డు బియ్యం స్థానంలో ఆడబిడ్డలకి సన్నబియ్యం ఇస్తామని చెప్పి ఇస్తున్న ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో తాటాకు ఇల్లు ఉండే ప్రతి గూడాన్ని ప్రత్యక్షంగా చూసి పేదవాడి బాధలు ఆవేదనను తీర్చే విధంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. చాలా సంవత్సరాలుగా గిరిజన ప్రాంతంలో గిరిజనులు గిరిజన ఇతరులు సాగు చేస్తున్న పోడు భూమి దారులను ఇబ్బందులకు చేయవద్దని అధికారులు అత్యుత్సాహంతో వారిని ఇబ్బందులకు గురి చేస్తే ఉపేక్షించేది లేదని మంత్రి తెలిపారు. పేదవాడికి సాయం చేసే, వాడికి అండగా ఉండి పేదవాడి కన్నీరు తుడిచే ప్రభుత్వం పేదోడికి భరోసా ఇచ్చే ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వమని మంత్రి అన్నారు.

### మహిళల అభివృద్ధికే ప్రభుత్వం కట్టుబడి ఉంది - ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ..

మహిళా శక్తి మహిళల సాధికారతను లక్ష్యంగా చేసుకొని ప్రభుత్వం ముందుకు వెళ్తోందని అన్నారు.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది అన్నారు. గడపగడపకు నూతన ఇళ్లు నిర్మించి 'ఇందిరమ్మ రాజ్యం'ను తిరిగి తీసుకొస్తున్నాం, అని వివరించారు. "భూముల విషయంలో సంవత్సరాలు గా ఎదురవుతున్న సమస్యలకు భూభారతి ద్వారా ప్రక్షాళన స్థిరమైన పరిష్కారాలను తీసుకొస్తున్నాం తెలిపారు. దీనివల్ల రైతులకు, పేదలకు ఎంతో ఊరట కలిగింది అన్నారు.ఈ మారుమూల గిరిజన ప్రాంతమైన అశ్వరావుపేట నియోజకవర్గానికి ఇతర ప్రాంతాల కంటే ఎక్కువగా ఇళ్లు మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మహిళా సంఘాల అభివృద్ధి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా శక్తి పథకాల అమలు జరుగుతోందని తెలిపారు.ఇది కేవలం శుభారంభం మాత్రమే. రాబోయే రోజుల్లో మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి మరిన్ని అవకాశాలు కల్పించబోతున్నాం అన్నారు.అనంతరం అశ్వరావుపేట నియోజకవర్గం పరిధిలోని 219 మహిళా స్వయం శక్తి సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు మొత్తం రూ 21.5 కోట్లు, 3255 స్వయం శక్తి సంఘాలకు వడ్డీ లేని రుణాల క్రింద రూ 3.23 కోట్లు, రుణబీమా కింద రూ 9 స్వయం శక్తి సంఘాలకు రూ 6 లక్షల 88 వేల చెక్కులను మంత్రి చేతుల మీదుగా అందించారు. అశ్వరావుపేట నియోజకవర్గ పరిధిలోని నూతనంగా మంజూరైన కొత్త రేషన్ కార్డులు 1393మంత్రి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, కొత్తగూడెం ఆర్డీవో మధు, డీఎస్ఓ రుక్మిణి, దమ్మపేట తాసిల్దార్ భగవాన్ రెడ్డి, మహిళా సంఘాల సభ్యులు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నో రూల్స్...

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక దిశా నిర్దేశం చేసిన జీవోను కానీ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేసే అంశం కానీ, మద్యం విక్రయాల ధరలను పరిశీలిస్తే...ఎమ్మార్పీ కంటే అదనపు వడ్డనతో మద్యం ప్రియులు బెంబేలెత్తిపోతున్నారు. 30 రూపాయలు 50 రూపాయలు కదా అని తేలికగా తీసుకుంటే ఒక్కొక్క బాటిల్ పైన పదుల సంఖ్యలో తీసుకున్న సొమ్ము సాయంత్రం కల్లా వేలల్లో, లక్షల్లోకి ఆదాయం చేరుతుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.. ఖమ్మం రూరల్‌లో మద్యం ప్రియులకు వైన్ షాపుల్లో సరసమైన ధరలకు మద్యం లభిస్తుందని భావించి కాస్త ఒక చుక్క వేసుకొని మానసిక ఉపశమనాన్ని పొందుదామని పొందేందుకు మద్యం కొనుగోలు కోసం వచ్చిన మద్యం ప్రియులకు ఎమ్మార్పీ ధరల కంటే అదనంగా డబ్బులు వసూలు చేసి వినియోగదారులకు వైన్ షాప్ యజమానులు హడలెత్తిస్తున్నారు.

### మాదే రాజ్యం.. క్వశ్చన్ చేస్తారా..?.

ఇదేంటి అని ప్రశ్నించిన వినియోదారులకు నేనేంటో.. మా బలమేంటో..చూపిస్తామని రాజకీయ అండతో మద్యం ప్రియులకు దురుసుగా వ్యవహరించే వైన్ షాప్ ల యజమానుల తీరు విస్మయానికి గురిచేస్తుంది.. తాము చెప్పిందే వేదమని దురుసు జవాబులతో వినియోగదారులకు ఇబ్బందులు తప్పడంలేదు.. ఖమ్మం జిల్లా కేంద్రంలోని రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద గల పలు వైన్ షాపుల్లో ఈ తతంగం జరుగుతుందని మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం సూచించిన ఎమ్మార్పీ ధరలకు మద్యం విక్రయించకుండా వారికి నచ్చిన విధంగా అధిక ధరలకు విక్రయిస్తూ.. వినియోగదారుల పాలిట పలు వైన్ షాపుల యజమానులు, బెల్ట్ షాపులు శాపంగా మారాయని మద్యం ప్రియులు వాపోతున్నారు..

### అదనపు రుసుము ఏలా..?

అలసి సొలసిన దేహానికి కాస్త పెగ్గు, 90 సేవిద్దామని వైన్ షాప్ లోకి వెళ్తే 30, 50 రూపాయలే కదా... లేదా కాస్త ఎక్కువే కదా... అని భావిస్తే రోజుకు వేలాది మంది మద్యం సేవించే మద్యం ప్రియులకు అదనపు వడ్డన పేరుతో వసూలు చేస్తున్న అక్రమ దందాతో వేలు, లక్షల్లో అదనపు సంపాదనతో మూడు క్వార్టర్లు, 6 ఫుల్ బాటిళ్ల మాదిరిగా వ్యాపారాన్ని జోరుగా కొనసాగించు కుంటుంటే.. కండ్లు ఉండి కూడా గుడ్డివారివలె వ్యవహరించడమే కాకుండా..మామూలుగా తీసుకుంటున్న ప్రొబెషనరి, ఎక్సైజ్ శాఖ యాక్షన్ తీసుకోవడం లేదని వినియోగదారులు మండిపడుతున్నారు. కొన్ని వైన్ షాపుల, బెల్ట్ షాపుల యజమానులు తాము వారికి నజరానాలు ముట్ట జెబుతున్నామని అందరినీ చూసుకుంటున్నామని, తమను అడ్డుకునే వారెవరు లేరని, తాము చెప్పిందే వేదమని, రాజకీయ అండదండ పలుకుబడి తమకు పుష్కలంగా ఉన్నాయని బాహటంగానే వార్తలు వినిపిస్తున్నాయి.. మద్యం ప్రియుల నష, నిశాలకు అదనపు రుసుము వడ్డన పేరుతో నెలవారి లెక్కతీస్తే 2 లేదా 3 ఫుల్ బాటిళ్ల ధరకు చెందిన ధనం అదనంగా చెల్లించాల్సి వస్తుందని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు..

### యాక్షన్ శూన్యం.?

సంబంధిత ప్రొబేషనరీ ఎక్సైజ్ శాఖా అధికారులు వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద ఒక వైన్స్ ఇతర వైన్స్ బెల్ట్ షాపులపై కొరడా ఝులిపెంచాల్సి ఉండగా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. ఈ అంశాన్ని మాములుగా తీసుకుంటున్నారనే విమర్శలు కూడా లేకపోలేదు..శాఖా అధికారులు స్లీపింగ్ మోడ్ నుంచి బయటికి రావాలని మద్యం ప్రియులు కోరుకుంటున్నారు.

### అదనపు వడ్డన వివరాలు..

బ్లెండర్స్ ప్రైడ్ 330 ఏంఆర్పి -340 తీసుకు%శీ%టున్నానే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మార్ఫియస్ ఆఫ్ లీటర్ ఎం ఆర్పీ 600 ధర ఉండగా 620 కు విక్రయిస్తున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఖమ్మం లోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గల బగ్గా వైన్స్ జిఎస్ నెంబర్ 34 35 రెండు షాపులను ఎక్సైజ్ శాఖ విభాగ అధికారులు పట్టించుకోవట్లేదనే విమర్శలు ఉన్నాయి. బ్లెండర్ స్ప్రెడ్ క్వార్టర్ పై 10 రూపాయలు అదనంగా తీసుకున్నారు..ఏంటని ప్రశ్నిస్తే అంతే..అని దురుసు సమాధానం.

### గోపి వినియోగదారుడు.

నేను బ్లెండర్ స్ప్రెడ్ క్వార్టర్ పై 10 రూపాయలు అదనంగా తీసుకున్నారు..ఏంటని నేను ప్రశ్నిస్తే అంతే..అని వైన్ షాప్ లో మద్యం విక్రయించే వారు దురుసు సమాధానం చెప్పారు. నేను ఎక్సైజ్ సూపరింటెండెంట్ ను కలుస్తాను..

### ఎంఆర్పీ ధరపై ఒక్క రూపాయి అదనంగా తీసుకున్న చర్యలు తీసుకుంటాం:: ఎక్సైజ్ సిఐ..

ఎంఆర్పీ ధరలపై వైన్ షాప్ లలో ఒక్క రూపాయి అయిన అదనంగా వసూలు చేస్తే కట్టిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అవసరం అయితే షాపు కూడా సీజ్ చేస్తామని హెచ్చరించారు.

# ఫోర్జరీ సంతకంతో నగదు బదిలీ...

మొదటి పేజీ తరువాయి



2021లో కట్టా వెంకటేశ్వరరావుకు వచ్చిన చెక్ బుక్ ను దురుద్దేశంతో కట్టా వెంకటేశ్వరావు ఇంటి పక్కనే ఉంటున్న మరో కట్టా వెంకటేశ్వరరావు తీసుకుని జూన్ 11వ తేదీన యూనియన్ బ్యాంకు లో 89 వేల రూపాయలను తన కుటుంబీకులకు, సంతకం ఫోర్జరీ చేసి నగదు బదిలీ చేయడంతో, అదే రోజు తన సెల్ కు వచ్చిన మెసేజ్ ను చూసి అవాక్కయ్యాడు. బాధిత ఖాతాదారుడు హైదరాబాదులో ఉండటంవల్ల సోమవారం కల్లూరు యూనియన్ బ్యాంక్ కు వచ్చి తన అకౌంట్లో ట్రాన్స్ఫర్ అయిన అమౌంటు గురించి బ్యాంకు మేనేజర్ కు తెలపగా ,అకౌంటు చెక్ చేసి, పొరపాటు జరిగిందని జరిగిన పొరపాటున సరిదిద్దుతానని అన్నారని తెలిపారు. మంగళవారం ఖాతాదారుడు బ్యాంక్ కి వెళ్ళగా,గంట సేపు వేసిచూచిన బ్యాంక్ అధికారులను తనను పట్టించుకోకపోవడంతో తనకు జరిగిన అన్యాయం గురించి మీడియాను సంప్రదించటంతో మీడియా వారు బ్యాంక్ కు వచ్చి అధికారులను ప్రశ్నించగా పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చాయి.అప్పటివరకు నిమ్మకు నీరెత్తినట్టు ఉన్న బ్యాంక్ అధికారులు అప్పటిదాకా పట్టించుకోకుండా, మీడియా వారు ప్రశ్నించడంతో గంటలో సమస్యను పరిష్కరిస్తామని లింగాల గ్రామానికి పరుగులు తీశారు. దాంతో బ్యాంక్ లో జరిగిన విషయం గుట్టు రట్టయింది.విలేకరులు ప్రశ్నించగా ఇద్దరి పేర్లు ఒకటే అని సంతకం ఒకేలా ఉండటం తో చెక్ పాస్ చేశామని సమాధానం ఇచ్చారు. బ్యాంకు వారి ప్రాథమిక విచారణలో కట్టా వెంకటేశ్వరరావు చెక్కును మరో కట్టా వెంకటేశ్వరరావు అధికారులకు ఇచ్చి నగదును తన కుటుంబ సభ్యులకు పంపినట్టు కనుగొనడంతో అమౌంట్ ను ఉద్దేశపూర్వకంగానే,సంతకం ఫోర్జరీ చేసి కుటుంబ సభ్యుల అకౌంట్ కు బదిలీ చేసిన కట్టా వెంకటేశ్వరరావు పై ఏ విధమైన చర్యలు తీసుకుంటారోనని మండల ప్రజలలో ఆసక్తి నెలకొంది.

## ఆధార్ మెగా క్యాంపు తేదీలను పొడిగించాలి

### సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) –** భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న మెగా ఆధార్ కార్డు క్యాంపు తేదీలను పొడిగించాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం కేంద్రంగా ఏర్పాటు చేసిన మెగా ఆధార్ కార్డు క్యాంపునకు చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం,బూర్గంపాడు 4 మండలాల ప్రజలు ఆధార్ సమస్యలు పరిష్కారం కోసం అధిక సంఖ్యలో హాజరు కావడం వల్ల ఇంకా అనేకమందికి ఆధార్ సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. ఆధార్ కార్డులో పేరు, డేట్ ఆఫ్ బర్త్ మార్పులు, చిరునామా మార్పులు, పిల్లలకు కొత్త ఆధార్ కార్డు మొదలగు సమస్యలపై ప్రజలు అధిక సంఖ్యలో ఆధార్ క్యాంపుకు హాజరు కావడం జరిగిందని అన్నారు. ఆధార్ అప్డేట్ కొరకు క్యాంపుకు వచ్చిన వారికి ఇతర రెవెన్యూ సర్టిఫికెట్లు అవసరం కావడంతో వెనదిరిగి వెళ్ళిపోవాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. అందుకోసం ఆధార్ మెగా క్యాంపును మరో మూడు రోజులు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. క్యాంపు నిర్వహించి వదిలేయకుండా సబ్ కలెక్టర్ ఆఫీస్ కేంద్రంగా నిరంతరంగా ఆధార్ కేంద్రాన్ని నిర్వహించాలని ఆయన కోరారు.

## స్థిరాస్ టెక్‌సిటీ వెంచర్ బ్రోచర్లను ఆవిష్కరణ



**కొత్తగూడెం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–** ఖమ్మం జిల్లాలోనీ గ్రీన్ ఫీల్డ్ హైవే తల్లంపాడు గ్రామం వద్ద 43 ఎకరాల విస్తీర్ణంలో అతిపెద్ద స్థిరాస్ టెకసిటి వెంచర్ 12 ఎకరాల్లో కమర్షియల్‌తో అన్ని అనుమతులతో ఏర్పాటు చేశామని స్థిరాస్ టెక్ సిటి మార్కెటింగ్ సేల్స్ హెడ్ రమేష్‌రావు తెలిపారు. బుధవారం టెక్ సిటీ బ్రోచర్లను కొత్తగూడెంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంచర్ అభివృద్ధి చెందిన ఖమ్మం.. హైదరాబాద్ నగరాలను కలుపుతూ జాతీయ రహదారిపై ఏర్పాటు చేయడం అందరికీ లాభదాయకంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఇప్పటికే ఆ ప్రాంతంలో వెయ్యి మంది ఉద్యోగులతో సాఫ్ట్వేర్ కంపెనీతోపాటు ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, త్రీ స్టార్ హెూటల్, స్థానికుల సౌకర్యార్థం కమ్యూనిటీ హాల్ సైతం అన్ని సౌకర్యాలతో ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు.నిర్దిష్టమైన ప్రణాళికతో రూపొందిస్తున్న ఈ వెంచర్ అనతి కాలంలోనే అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అథ్లెటిక్ కోచ్ నాగేందర్‌ను అభినందించి జిల్లా క్రీడల అధికారి ఎం.పరంధామరెడ్డి



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** ఇటివల లక్ష్మీబాయి నేషనల్ ఇన్స్టిట్యూటీ అఫ్ ఫీజికల్ ఎడ్యుకేషన్ కాలేజీ ,గ్వాలియర్ ,ద్వరా డిప్లొమ ఇన్ స్పోర్ట్స్ అనలటిక్స్‌ను ఏ గ్రేడ్ లో ఉతీర్ణత సాధించిన అథ్లెటిక్ కోచ్ పి .నాగేందర్ బాబును భద్రాద్రి కొత్తగుడెం జిల్లా యువజన, క్రీడల అధికారి ఎం.పరంధామరెడ్డి డిప్లొమను ప్రదానం చేసి అభినందించారు.ఈ సందర్భంగా పరంధామ రెడ్డి మాట్లాడుతూ “ఈ కోర్సు క్రీడా శాస్త్రంలో అత్యంత ఆధునిక అంశాలపై నైపుణ్యాన్ని అందిస్తూ, అథ్లెట్ల ప్రదర్శనను శాస్త్రీయంగా విశ్లేషించేందుకు ఉపయోగపడుతుంది. ఈ తరహా నైపుణ్యాలు నేటి ఆటల ప్రపంచంలో అత్యంత అవసరం. యువత ఈ మార్గంలో ముందుకు సాగితే దేశ క్రీడారంగ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు.ఇలాంటి ప్రతిభావంతుల సంఖ్య జిల్లా లో మరింత పెరగాలని ఆకాంక్షిస్తూ, ఆయన నాగేంద్ర భవిష్యత్తు విజయాల కోసం శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా ద్రోణాచర్య అవార్డ గ్రహీత ఇండియన్ టీం చిఎఫ్ కోచ్ నాగపురి రమేశ్ ,తెలంగాణ అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రటరి కె.సారంగపాణి ,జిల్లా అథ్లెటిక్ సెక్రటరి కె.మహిధర్ ,జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అద్యచ్చులు డాక్టరు జి .యుగంధరెడ్డి ,సెక్రటరి రాజెందర్ ప్రసాద లు అభినందించారు.

## సిఎస్ఆర్ నిధులు రూ.65 లక్షల వ్యయంతో టాయిలెట్ల నిర్మాణం



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) –** భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి దర్శనానికి వచ్చే పర్యాటకులు, భక్తుల కు సౌకర్యార్థం కోసం టాయిలెట్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. బుధవారం భద్రాచలం పట్టణంలోని రెవెన్యూ గెస్ట్ హౌస్ ఎదురుగా, కూనవరం రోడ్డులోని డిగ్రీ కాలేజ్ ఎదురుగా సిఎస్ఆర్ నిధులతో 65 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టిన మరుగుదొడ్లను ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి, రాహుల్ తో కలిసి ఎమ్మెల్యే తెల్లం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు.శ్రీ సీతారామచంద్ర స్వామి కొలువై ఉన్న భద్రాచలంలో ప్రతి సంవత్సరం ముక్కోటి ఏకాదశి, శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం మహెూత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు భద్రాద్రి కి చేరుకొని స్వామివారి తెప్పోత్సవం, ఉత్తర ద్వారా దర్శనం, శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం పట్టాభిషేకం మహెూత్సవానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండ, మహిళలకు సౌకర్యవంతంగా ఉండేలా గోదావరికి వెళ్లే దారిలో బస్టాండ్ ఎదురుగా, కూనవరం రోడ్‌లోని డిగ్రీ కాలేజ్ సమీపంలో టాయిలెట్లు నిర్మాణం చేయడం జరిగిందని తెలిపారు.టాయిలెట్లు నిర్వహణ చేపట్టే సిబ్బంది టాయిలెట్లు ప్రతిరోజు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, భక్తులకు మాత్రం టాయిలెట్ల పరంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆయన ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి, రాహుల్ భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్, ఐటిసి అధికారులు శ్యామ్ కిరణ్, చంగల్ రావు, కనకమెడల హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల అభివృద్ధి కోసమే సంక్షేమ పథకాలు

### ఎమ్మెల్యే కోరం కనకయ్య





**టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** రాష్ట్ర వ్యాప్తంగా పేద ప్రజల అభివృద్ధి కోసమే సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేస్తుందని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. బుధవారం టేకులపల్లి మండలంలోని సులానగర్ గ్రామంలో మంజూరైన లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేశారు.అనంతరం అయన మాట్లాడారు. దేశంలో ఎక్కడ లేని విధంగా నిరుపేదలు ఇండ్లు నిర్మించుకునేందుకు రూ 5లక్షలను ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ,అత్యధిక స్థానాలను గెలిపించే, విధంగా కార్యకర్తలు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ , మండల తాసిల్దార్ వీరభద్రం, ఎంపీడీఓ మల్లీశ్వరి, గృహ నిర్మాణ శాఖ ఏఈ. గణేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బి దేవానాయక్, నాయకులు ఈది గణేష్, పోశాలు,రెడ్యానాయక్, భద్రు నాయక్,మాజీ సర్పంచ్ బుజ్జి , ఊళ్ళోజి ఉదయ్,ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్, బండ్ల రజినీ, సరిత, బొడ్డు అశోక్, చెన్నయ్య,బానోత్ రవి, శంకర్, రాసమళ్ళ నర్సయ్య, గురవయ్య, రాందాస్, వీరభద్రం, హనుమంతు, మూడ్ సంజయ్, నాని, బాలకృష్ణ, నాగేశ్వరావు, శివ లాల్, భీముడు, సక్రు, కల్తీ కృష్ణ, బన్సీలాల్, సుధీప్ పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ పాఠశాలలతో ఎలాంటి ప్రయోజనం లేదు

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి



**ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) –** ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇంటిగ్రేటెడ్ పాఠశాలలతో ఎలాంటి ప్రయోజనం లేదని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి అన్నారు. బుధవారం పిఆర్‌టియు (టీఎస్) సభ్యత్వ నమోదు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై కొంతసేపు విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం నడుస్తున్న పాఠశాలల విద్యార్థులే ఈ ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో చేరుతున్నారని అన్నారు. ఇప్పటికే అనేక పాఠశాలలో సరైన సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పేరుకు మాత్రమే దేశంలో ఎక్కడ లేని విధంగా ఒక వెయ్యి గురుకులాలను గత ప్రభుత్వం ప్రారంభించిందని, అయితే ఏ ఒక్క గురుకులంలో కూడా విద్యార్థులకు సౌకర్యాలు లేవని ఆయన దుయ్యబట్టారు. ఒక్కొక్క గురుకులంలో 700 మంది విద్యార్థులు ఉంటున్నారని ఉదయం వేళ స్నానాలు, మరుగుదొడ్లకు వెళ్లాలంటే ఒక్కొక్క విద్యార్థికి నాలుగు గంటల సమయం పడుతుందని, ప్రస్తుతం ఉన్న గురుకులాల్లో సమస్యలతో విద్యార్థులు సతమతమవుతున్నారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి ని కలిసి పాఠశాలల గురుకులాల స్థితిగతులను వివరించనట్లు తెలిపారు. గతంలో కొందరు పిఆర్‌టియు నాయకులుగా చెలామని అయి సంస్థ పేరు చెప్పి బిల్డింగ్ ఫండ్ పేర కోటి రూపాయలు వసూలు చేశారని, అట్టివారిని సస్పెండ్ చేయడం కూడా జరిగిందని, ఉపాధ్యాయుల కష్టాన్ని దోచుకున్న వారి భరతం పట్టి తిరిగి ఆ ధనాన్ని రికవరీ చేసి వారిపై కేసుల నమోదుకు సిఫారసు చేస్తామని అన్నారు.

### ఘనంగా పిఆర్‌టియు సభ్యత్వ నమోదు

ఇల్లందు మండల టిఆర్టియు టీఎస్ సభ్యత నమోదు కార్యక్రమం స్థానిక సింగరేణి హై స్కూల్ ఆవరణలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి ప్రారంభించారు. ఇల్లందు మండల టిఆర్‌టియు(టిఎస్) అధ్యక్ష కార్యదర్శులు ధారావత్ రమేష్, పి.అనిఎమేల్యా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి పూలగం దామోదర్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సోమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పి నరసయ్య ప్రధాన కార్యదర్శి సిహెచ్ ప్రభాకర్ రావు లు పాల్గొనగా ఇల్లందు మండల పిఆర్టియు టీఎస్ జిల్లా మండల కార్యవర్గ సభ్యులు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు వేగవంతం చేయండి

### ఏఈ రాము



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని హౌసింగ్ ఎఈ రాము అన్నారు. బుధవారం ఆయన మండల పరిధిలోని రాజాపురం గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి బేస్మెంట్ పూర్తి అయిన ఇళ్ల కొలతలు చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన నిబంధనలు ప్రకారం నిర్మించిన ఇళ్లకు ప్రతి సోమవారం బిల్లులు మంజూరు అవుతాయని తెలిపారు. గ్రామంలో మొదటి విడతగా 28 ఇల్లు మంజూరయ్యాయని వాటిలో ఐదు ఇల్లు నిర్మించుకోవట్లేదు అని వాటి గురించి ఉన్నతాధికారులకు సమాచారం ఇస్తామని తెలియజేశారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి షేక్ మదర్ పాషా, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# భద్రాద్రి జిల్లాలో మంత్రి తుమ్మల శవయాత్ర నిర్వహించాలి

**నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో కేసీఆర్ తెలంగాణ ప్రజల కన్నీళ్లు తుడిచారు**

**ఇల్లందు నియోజకవర్గ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తా**

**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సంజీవ్ నాయక్**



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) – నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో చావు నోట్లో తల దూర్చి తెలంగాణ తెచ్చిన కేసీఆర్ శవయాత్రలు చేయడం సిగ్గుచేటని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సంజీవ్ నాయక్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రావలసిన గోదావరి నీళ్లను అక్రమంగా తరలించకపోయిన రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు మొదట శవయాత్ర నిర్వహించాలని పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక పెన్షనర్స్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నది పరివాహక ప్రాంతాలకు తొలుత నీరు అందించాలని ఉన్నప్పటికీ అధికార దురహంకారంతో ఇల్లందు నియోజకవర్గానికి గోదావరి నీళ్లు రాకుండా తమ స్వార్థ ప్రయోజనాల కొరకు ఏన్కూరు మీదుగా సాగర్ కెనాల్ లో కలపడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. అక్రమ పద్ధతిలో రహస్యంగా శాటిలైట్ సర్వే జరిపించి నీటిని మళ్లించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శవయాత్రను కూడా జిల్లా ప్రజలు నిర్వహించాలన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైన, పోలీసులు కేసులు పెట్టిన గోదావరి నీళ్ళ రోళ్ళ పాడు నుండి బయ్యారం పెద్ద చెరువుకు మళ్లించే వరకు ఉద్యమాన్ని ఆపమని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వం బయ్యారం చెరువులో సిల్ట్ తొలగించడం చేస్తే నీటి సామర్థ్యం ఒక టీఎంసీ పెరుగుతుందని తద్వారా బయ్యారం,గార్ల పరిసర ప్రాంతాల భూములు సస్యశ్యామలవుతాయని అన్నారు. ఆ నదు రాజకీయ లబ్ధి కోసం టిఆర్ఎస్ పార్టీని వీడిన ఇద్దరు మంత్రులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ లోకి వెళ్లారని అన్నారు. ఇల్లందు ప్రాంతానికి అన్యాయాన్ని తలపెట్టిన ఆ ముగ్గురు మంత్రులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలు దోషులుగా చూడాలన్నారు. దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఈమధ్య ఇల్లందు ఎమ్మెల్యే పాకాల చెరువు నీటిని ఇల్లందు నియోజకవర్గానికి రప్పిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు ఎస్ రంగనాథ్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ హరి సింగ్ నాయక్ ఇటీవల ఇల్లందులో జరిగిన పార్టీ సమావేశంలో సంజయ్ నాయక్ ను కార్యకర్తలకు పరిచయం చేశారని, సమస్యలపై సంజయ్ పోరాటం చేస్తానని చెప్పడం,అంతేకాకుండా ఆర్థికంగా కూడా పార్టీని ఆదుకుంటానని మాట ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు ఎస్.కె అబ్దుల్ నబీ, టేకులపల్లి పార్టీ ఉపాధ్యక్షులు చీమల సత్యనారాయణ, చల్ల సముద్రం నాయకులు బండారి శ్రీనివాస్, సంపత్ కుమార్, యాకూబ్, ఉపేందర్, లలిత పాసి, రాజేష్ ,చిన్నారి, యాకయ్య ,మహేష్, ఇమ్రాన్ ,శ్రీను, రఫీ, వీరు, కృష్ణ, శ్యామ్, జయరాజు, మాజీ సర్పంచ్ లక్ష్మణ్, మంగయ్య, సాయికుమార్ ,రమేష్, గోపి, మహేష్, మనోహర్లాల్, రవి, బొప్పి భాగ్యలక్ష్మి, మౌనిక, మదర్ బి, నారాయణమ్మ , మన్సూర్, సుభాష్, శివ, ప్రసాద్, జర్పుల లచ్చు తదితరులు పాల్గొన్నారు.

# ఖబడ్దార్ సంజీవ్ నాయక్..

**ఎమ్మెల్యే కనకయ్యను విమర్శించే స్థాయి నీకు లేదు**

**అవాకులు చవాకులు పేలితే ఊరుకునే ప్రసక్తే లేదు**

**సేవాలాల్ పేరుతో నువ్వు చేసిన ఆగడాలకు బంజారాజాతి తలదించుకోవడం ఖాయం**

**జిల్లా మంత్రులు, ఎమ్మెల్యే కనకయ్యపై బీఆర్ఎస్ నేత సంజీవ్ నాయక్ చేసిన ఆరోపణలను ఖండించిన కాంగ్రెస్ నేతలు**



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)– జిల్లా మంత్రులు పొంగులేటి, తుమ్మల, ఇల్లందు ఎమ్మెల్యే కనకయ్యపై బీఆర్ఎస్ నేత సంజీవ్‌నాయక్ చేసిన విమర్శలను కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ నేపథ్యంలో పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ డానియల్ అధ్యక్షతన బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు మాట్లాడుతూ జిల్లా మంత్రులు పొంగులేటి, తుమ్మల, స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్యలపై బీఆర్ఎస్ నాయకుడు సంజీవ్ నాయక్ చేసిన వ్యాఖ్యలను పట్టణ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాను ప్రగతిపథంలో తీసుకెళ్తున్న మంత్రులను విమర్శించడం శోచనీయమన్నారు. రైతుబంధు, రైతుభరోసా, డబల్ బెడ్రూమ్ ఇళు వంటి అనేక పథకాలను అమలు చేసినందుకా మంత్రులు, ఎమ్మెల్యేల శవయాత్ర చేయాలా అని వారు ప్రశ్నించారు. ఇల్లందు నియోజకవర్గంలో ఎక్కడ ఏ అభివృద్ధి చేయాలో తమ నాయకుడు కనకయ్యకు తెలుసని స్థానికేతరుడివైన నీవు చెప్పే తెలుసుకునే స్థితిలో ఎవరూ లేరన్నారు. జిల్లాను మంత్రులు పొంగులేటి తుమ్మలలు అభివృద్ధిపథంలో ముందుకు తీసుకెళ్తుంటే మరోపక్క ప్రతిశాఖ అధికారులను సమన్వయం చేస్తూ నియోజకవర్గంలో ఎక్కడ ఏ సమస్య ఉన్నా తక్షణమే స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి, ఇల్లందు అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తున్న కనకయ్యను విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. ఇల్లందు బీఆర్ఎస్ పార్టీలో సరైన నాయకత్వం లేకనే ఎక్కడో సూర్యాపేటలో ఉన్న సంజీవ్ నాయక్‌ను తెచ్చుకుని పసలేని విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అనంతరం మార్కెట్ కమిటీ, ఆత్మకమిటీ చైర్మన్లు రాంబాబు, మంగీలాల్ నాయక్ లు మాట్లాడుతూ సేవాలాల్ పేరుతో అక్రమాలు, అన్యాయాలు చేసిన సంజీవ్ నాయక్ కు బంజారాజాతి త్వరలోనే సరైన గుణపాఠం చెబుతుందని, స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం నీవు చేస్తున్న నాటకాలను బంజారాజాతి, ఇల్లందు నియోజకవర్గప్రజలు నిశితంగా గమనిస్తున్నారన్నారు. ఎవరెన్ని వేషాలు వేసిన ప్రజలు కాంగ్రెస్ వెంటే ఉన్నారని త్వరలో రానున్న ఎన్నికల్లోనూ హస్తం జయకేతనం ఎగురవేయటం తథ్యమని జోస్యం చెప్పారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ పార్టీ, నీవుచేస్తున్న చిల్లర వేషాలను ఇకనైనా మానుకోవాలని మరోమారు ఇలాంటి పసలేని విమర్శలు చేస్తే ఇల్లందు కాంగ్రెస్ పార్టీశ్రేణులు చూస్తూ ఊరుకోబోమని ఖబడ్దార్ సంజీవ్ నాయక్ అంటూ వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండలపార్టీ అధ్యక్షులు దొడ్డ డానియల్, పులిసైదులు, మార్కెట్, ఆత్మకమిటీ చైర్మన్లు రాంబాబు, బోడ మంగీలాల్ నాయక్, పట్టణ కార్యదర్శి జాఫర్, హరిహరక్షేత్రం ఆలయ చైర్మన్ గందె సదానందం, నాయకులు నవీన్, చిల్ల శ్రీనివాసరావు, సూర్యం, తాటి భిక్షం తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కాపు సీతాలక్ష్మి, కృష్ణ



కొత్తగూడెం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)– భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను బుధవారం హైదరాబాద్ తెలంగాణ భవన్లో కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు పూల మొక్కను బహుక రించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని వారికి కేటీఆర్ సూచించారు. కొత్తగూడెం నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని చెప్పారు.

# వర్షపు నీరు ఆగకుండా కాలువలు తీయాలి



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)– వర్షాకాలం మునగ తోటలో నీళ్లు ఆగటం ద్వారా ఆకులు పసుపు రంగులోకి మారి పూత ఆకు రాలిపోతుంది కాబట్టి నీళ్లు ఆగకుండా కాలువలు తీయాలని కృషి విజ్ఞాన కేంద్రం పంట విభాగం శాస్త్రవేత్త డాక్టర్ టి భరత్, ఉద్యాన శాస్త్రవేత్త బి శివ సూచించారు. బుధవారం సోములగూడెం గ్రామపంచాయతీలో మునగ తోటలను పరిశీలించి తగు సూచనలు చేసారు. మునగ తోటల లో 13-0-45, మ్యాక్స్ పౌడర్ లేదా ఫార్ములా-6 ను లీటర్ నీటికి 5 గ్రాములు కలిపి పిచికారి చేయాలని తద్వారా పంట చీడపీడలు లేకుండా ఉంటుందని సూచించారు. మునగ తోటలకు ఎక్కువ ఎరువులు ఉపయోగించొద్దని తెలిపారు. ఈ సమయంలో బొంత పురుగు ఆశించే అవకాశం ఉంది కావున రైతులు ఎప్పటికప్పుడు చెట్లను గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ పోరండ్ల రంగా, సాంకేతిక క్షేత్ర సహాయకులు రజిత, సుజాత, నాగేశ్వరరావు, ప్రసన్న కుమార్, రైతులు బాలినేని నాగేశ్వరరావు, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలి

**పీడీఎస్యూ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డు ద్వారా అర్జీ**




ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)– పిడిఎస్యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో ఇల్లందు పట్టణంలోని జూనియర్ డిగ్రీ కాలేజీలో సీఎం రేవంత్ రెడ్డికి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజురియంబర్స్మెంట్ నిధులు తక్షణమే విడుదల చేయాలని విద్యార్థులతో కలిసి ఉత్తరాలు వ్రాయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జె.గణేష్ మాట్లాడుతూ విద్యారంగం అభివృద్దే ప్రధాన ఎజెండాగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను మర్చిపోయిందన్నారు. రాష్ట్రంలో దాదాపు రూ. 8వేలకోట్ల స్కాలర్షిప్ రియంబర్స్మెంట్లు ఇంకా పెండింగ్లోనే ఉన్నాయని తెలిపారు. స్కాలర్షిప్ రియంబర్స్మెంట్లు విడుదల చేయని కారణంగా డిగ్రీ పూర్తిచేసుకున్న విద్యార్థులకు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్రప్రభుత్వానికి అందాలపోటీలు నిర్వహించడానికి డబ్బులు ఉన్నాయి కానీ విద్యార్థులకు రియంబర్స్మెంట్ ఇవ్వడానికి డబ్బులు లేవని విమర్శించారు. విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తే గత ప్రభుత్వానికి పట్టినగతే కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా పడుతుందన్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫ్రీయంబర్స్మెంట్లను విడుదల చేయాలని లేనిపక్షంలో విద్యార్థులు పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తారని గణేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాళ్ళు ప్రశాంతి, ప్రవలిక, నాయకులు నరేష్, సిద్ధు, రాము, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నేతను కోల్పోయాం

**బాగం రాంప్రసాద్ అందించిన సేవలు మరువలేనివి**

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం**

**సిపిఐ అధ్వర్యంలో ఘనంగా బాగం రాంప్రసాద్ 3వ వర్ధంతి**



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) – నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నాయకుడిని కోల్పోయామని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. సిపిఐ పాల్వంచ పట్టణ మాజీ కార్యదర్శి బాగం రాంప్రసాద్ 3వ వర్ధంతి సందర్భంగా బుధవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత రాంప్రసాద్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించిన అనంతరం జరిగిన వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతూ పాల్వంచ ప్రాంతంలో పార్టీ, ప్రజాసంఘాల విస్తరణకు అనలేని కృషి చేస్తూ పట్టణ కార్యదర్శిగా అందించిన సేవలు మరువలేనివి అని ఆయన సేవలను స్మరించుకున్నారు. సమస్యలపై స్పందిస్తూ వాటి పరిష్కారం కోసం అనునిత్యం శ్రమించే వాడని, ప్రజలను కమ్యూనిస్టు ఉద్యమాల వైపు మళ్లించి పార్టీ విస్తరణలో ప్రముఖ పాత్ర పోషించాడని కొనియాడారు. అయినా ఆశయాలను సాధించిన నాడే ఆయనకు ఘనమైన నివాళులర్పించిన వారు అవుతామని, నాయకులు కార్యకర్తలు ఈ బాధ్యతలు స్వీకరించి ఆయన ఆశయాలను సాధించాలని కోరారు. రాంప్రసాద్ ఉద్యమస్ఫూర్తిని కొనసాగిస్తూ నిత్యం ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్మించాలని తద్వారా పాల్వంచ ప్రాంతంలో సీపీఐని అగ్రస్థానంలో నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, వీ పద్మజ, గుండాల నాగరాజు, డీ సుధాకర్, సీపీఐ ప్రజాసంఘాల నాయకులు డీ చెన్నయ్య, అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, శనగారపు శ్రీనివాస్ రావు, కోరే కృష్ణ, ధారావత్ గోపి, బిక్కులాల్, ఖాసీం, కరీం, కోమటి శ్రీను, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మండల ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి భరోసా - ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి జూలై 16)సింగరేణి మండలం ఫోటో, వీడియో గ్రాఫర్లు సాంకేతికతను అందిపుచ్చుకోని వృత్తినైపుణ్యం పెంచుకోవటం తోనే భవిష్యత్తు ఆదారపడి ఉందని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె.హుస్సేన్ అన్నారు. కారేపల్లి మండల ఫోటోగ్రాఫర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణస్వీ కారోత్సవం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ మాట్లాడుతూ ఫోటో గ్రాఫర్లకు వృత్తే ఆస్తి అని దానిలో సృజనాత్మకత చూపగల్గితే అందరి అభిమానంతో పాటు తన అభివృద్ధి కి బాటలు వేస్తుందన్నారు. నేడు ఫోటో, వీడియో గ్రాఫర్లు అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నారన్నారు.సాంప్ర దాయ చిత్రీకరణతో పాటు కస్టమర్ల అభిష్టం మేరకు సాంకేతికతను జోడ రచాల్సి ఉంటుందన్నారు.ఫోటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమానికి కుటుంబ భరోసా పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. రూ.10 కట్టితో రూ.1 .70 లక్షలు భీమా, రూ.100 కడితో రూ.2.50లక్షలు భీమ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 138 మంది మృతుల కుటుంబాలకు సుమారు రూ.3 కోట్లు పంపిణి చేసినట్లు తెలిపారు. కుటుంబ భరోసాకు ప్రత్యేక యాఫ్‌ను వినియోగిస్తున్నట్లు తెలిపారు. నూతన కమిటీ ప్రమా ణస్వీకారంకారేపల్లి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వేల్ఫేర్ అసో సియేషన్ మండల అధ్యక్షులు ఇల్లంగి పిచ్చయ్య, కార్యదర్శి ప్రసాద్, కోశాధికారి యర్రబోలు సైదిరెడ్డితో ప్రమాణ స్వీకారం చేయించారు. అన ంతరం కమిటీ సభ్యులను సన్మానించారు.



ఈకార్యక్రమంలో అసోసియేష న్ రాష్ట్ర కార్యదర్శి చావా సంపత్‌కుమార్, కోశాధికారి నీరుడి తిరుపతి రావు, జిల్లా అధ్యక్షులు మరగాని వెంకట్, నాయకులు నాగరాజు దేవర, వేముల నర్సింహరావు,కనికొండ అశోక్, తిరుమలరావు, కనకరావు, బా బా, కమతం రఘు, ఎస్.అదినారాయణ, లక్ష్మన్, రియాజ్, సీహెచ్. రాధాకృష్ణ, కుమ్మరి పాపారావు, కన్ని,అన్వర్, కొండ జ్యోతిబాసు, మేదరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాజగోపాల్‌కి అభినందనలు తెలిపిన ఆర్యవైశ్య మహాసభ



కల్లూరు జులై16(సూర్య న్యూస్):

"తెలంగాణ రాష్ట్ర న్యాయాధికారుల సంఘం" అధ్యక్షునిగా ఎన్నికైన ఖమ్మం జిల్లా ప్రిన్సిపల్ జడ్జి జి. రాజగోపాల్ ని ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. న్యాయవిధాన రంగంలో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు పసుమర్తి సీతా చందర్ రావు, మేళ్లచెరువు వెంకటేశ్వర రావు, పాలువాయి వెంకటేశ్వర రావు, పాలువాయి సీతారాములు, చెరుకూరి శ్రీనివాస రావు తరితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బుక్స్ పంపిణీ

### - రెండు లక్షల విలువైన బుక్స్ అందజేసిన పొంగిలేటి మాధురి

కల్లూరు జూలై 16

( సూర్య న్యూస్):





తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి తమ స్వగ్రామం నారాయణపురం ఎంపీపీ ఎస్ పాఠశాలకు అకాడమిక్ ఇయర్ కు సరిపడా రెండు లక్షల రూపాయల విలువగల నోట్బు బుక్స్, స్కూల్ బ్యాగ్స్ ,రెండు జతల యూనిఫామ్స్ ,వాటర్ బాటిల్స్, ఎగ్జామ్స్ ప్యాడ్స్, నోట్స్ ఇంకా స్టడీ మెటీరియల్స్ విద్యార్థులకు వితరణ చేసినారు. ఈ కార్యక్రమానికి కల్లూరు ఎంఈఓ పి నివేదిత, నారాయణపురం మాజీ సర్పంచ్ అంకిరెడ్డి దుర్గా ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులు తల్లిదండ్రులు మంత్రి పొంగులేటి. సతీమణి మాధురి,ఎంఈఓ. నివేదిత, మాజీ సర్పంచ్ దుర్గ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కుమారి ,విజయ కుమారి , పాఠశాల హెచ్ఎం నాగమణి , ఉపాధ్యాయులు ఏం వసంత, బి వెంకటరమణ, బి శ్రీను విద్యార్థుల తల్లిదండ్రులు హాజరైనారు.

## సింగరేణి (కారేపల్లి)మండల ఎంపీడీవోగా ఎంపీవోకి అదనపు బాధ్యతలు..

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి జూలై 16)మండల ఇన్చార్జి ఎంపీడీవో గా,ఎంపీవో గా పనిచేస్తున్న మల్లెల రవీంద్ర ప్రసాద్ కు అదనపు బాధ్యతలు అప్పగి ంచారు. ఇప్పటివరకు ఎంపీడీవో పనిచేసిన సురే ందర్ భూపాలపల్లి జిల్లాకు బదిలీ అయ్యారు. నూతన ఎంపీడీవో గా వచ్చేంతవరకు రవీంద్ర ప్ర సాద్ ఇంచార్జి ఎంపీడీవో గా బాధ్యతలు నిర్వహిస్తారు.బాధ్యతలు చేప ట్టిన ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ ను సహచర కార్యాలయ సిబ్బంది ,కార్య దర్శులు 41 పంచాయతీ గ్రామ ప్రజలు అధికారులు అభినందించారు.

## పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్స్ పంపిణీ

ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ :-



మండల పరిధిలోని చొప్పకట్లపాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బు ధవారం సుదర్శన్ ఫౌండే షన్ అధినేత, పాస్టర్ జగదీష్ పాల్ ఆధ్వర్యంలో 30 మంది పేద విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్స్ లను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నంద్రు. వెంక టేశ్వరరావు మాట్లాడుతూ పేద విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్స్ అందజేయడం అభినందనీయమని, పేద విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్న జగదీష్ పాల్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మధు సూదన రెడ్డి,సౌజన్య ఫౌండేషన్ కమిటీ సభ్యులు సరళ, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైరాలో ఇందిరా మహిళా శక్తి సంబరాలను విజయవంతం చేయాలి

### -సంబరాలకు స్థల పరిశీలన చేసిన జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య



వైరాటౌన్(సూర్య న్యూస్):- జూలై 16

స్థానిక నియోజకవర్గ కేంద్రంలో జరిగే ఇందిరా మహిళా శక్తి సంబరాలను విజయవంతం చే యాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఆర్ సన్యాసయ్య అన్నారు.ఇందిరా మహిళా శక్తి సంబరాలకు మహిళా సమాఖ్య సభ్యులు, ఏపీఎంలు,డిపిఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలో ఈనెల 18న ఇందిరా మహిళా శక్తి సంబరాలను ఘనంగా నిర్వహించేందుకు వైరా కొణిజర్ల ఏన్కూరు జూలూరుపాడు కారేపల్లి మండలాల సిబ్బందికి దిశా నిర్దేశం చేసి మహిళ సంఘాల సభ్యుల సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. అనంతరం ఇందిరా మహిళ శక్తి సంబరాల నిర్వహణకు వైరా జూనియర్ కాలేజ్ గ్రౌండ్, గిరిజన భవన్ స్థలాలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి తో కలిసి పరిశీలించారు.ఐదు మండలాల సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ ఆర్ జయశ్రీ,ఎంపీడీవో సరస్వతి, డిపిఎం ఆంజనేయులు, ఇన్చార్జి డిపిఎం రాజేష్, నాలుగు మండలాల ఏపిఎంలు చిన్న వెంకటేశ్వర్లు, నాగ పుల్లారావు,పి వెంకటేశ్వర్లు,ఎం వెంకట రామారావు,ఈజీఎస్ ఏపీవో, సిబ్బంది అన్ని మండలాల సీసీలు, స్థానిక మండల సిబ్బంది పాల్గొన్నారు.

## నంద్రుకి టైలర్స్ యూనియన్ ఘన నివాళి

వైరా సూర్య మేజర్ న్యూస్:-

వైరా మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి బోడేపుడి కాలనీకి చెందిన నంద్రు పద్మారావు 55 సంవత్స రములు మంగళవారం సాయంత్రం 6 గంటలకు తన స్వగృహంలో గుండెపోటుతో మృతి చెందినాడు, విషయం తెలుసుకున్న టైలరింగ్ యూనియన్ నాయకులు పద్మారావు పార్థివ దేహం పై పూలమా లవేసి ఘనంగా నివాళులర్పించారు. పద్మారావు దర్జీ వృత్తిలో కొంతకాలం పేపర్ ఏజెంట్గా ప్రజలకు సేవ లు అందించినాడు. ఈ కార్యక్రమంలో బాంబే శ్రీని వాస్, షేక్ బాదుల్లా, పరంపర శాంసాన్, శివారెడ్డి పరీఫ్ ప్రసాద్, షేక్ సిలార్ ,సునీత సుభద్ర భద్రావతి తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.



## నగరంలో వనమహోత్సవం

సూర్య ప్రతినిధి ఖమ్మం



వనమహోత్సవం కార్యక్రమాల్లో భాగంగా ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో 32 కిలోమీటర్ల రోడ్డు డివైడర్లపై వక్క (అరెకానట్) చెట్లను నాటే కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ అభిషేకు అగస్త్య, ఉద్యాన శాఖ అధికారితో కలిసి బుధవారం ప్రారంభించారు. శ్రీశ్రీ సర్కిల్ నుండి విజయ కాలేజ్ వరకు సుమారు 810 మొక్కలను నాటడం జరిగింది ఇలా 32 కిలోమీటర్లు డివైడర్ మధ్యలో నాటడం మూలంగా సిటీ ఆహ్లాదకరంగాను మున్సిపాలిటీకి ఆదాయం వనరుగా మారే అవకాశం ఉంది.మధ్యస్థాయి మొక్కలు నాటి పట్టణ పచ్చదనం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ తెలిపారు. నగరంలో పచ్చదనం పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు పేర్కొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా పని చేయాలి

**-తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీ**
**-ఆదర్శ పాఠశాలల్లో విద్యా బోధనకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలి,-పైలెట్ ప్రాజెక్టు క్రింద 11 పాఠశాలలను 2 క్యాటగిరీలుగా అభివృద్ధి చేయాలి**
**-మార్కెట్ రేటు ప్రకారం ప్రతిపాదనలు తయారు చేయాలి**
**-స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు**
**-మధిర నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 11 ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ తో కలిసి సమీక్షించిన విద్యా కమిషన్ చైర్మన్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**



విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీ అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి బుధవారం సంబంధిత అధికారులతో మధిర నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 11 ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు.ఈ సందర్భంగా తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీ మాట్లాడుతూ, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా మనమంతా ధృడచిత్తంతో పని చేయాలన్నారు. తెలంగాణ విద్యా కమీషన్ తరపున ప్రభుత్వానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రతి మండలంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రవేశ పెట్టాలని సిఫార్సు చేశామని అన్నారు. మధిర నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవంతంగా అభివృద్ధి చేయాలని అన్నారు. ప్రతి పాఠశాలలో టీచింగ్ సరిగ్గా జరిగేలా, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం సృష్టించాలని అన్నారు. ఈ దిశలో 11 ప్రభుత్వ పాఠశాలలను గుర్తించినట్లు, అందులో 2 పాఠశాలలను క్యాటగిరి ఒకటి క్రింద, 9 పాఠశాలలను క్యాటగిరి రెండుగా విభజించాలని అన్నారు. క్యాటగిరి 1 లోని రెండు పాఠశాలలను ఎంపిక చేసి, వాటిలో 1000 నుంచి 1200 మంది విద్యార్థులకు సరిపడా తరగతి గదులు, లైబ్రరీ, ల్యాబ్స్, స్పోర్ట్స్, కిచెన్, డైనింగ్ హాల్, కాంపౌండ్ వాల్ వంటి వివిధ సౌకర్యాలు పూర్తి స్థాయిలో అందించాలని అన్నారు. క్యాటగిరి 2 లోని 9 ప్రభుత్వ పాఠశాలల్లో కోటి నుంచి 2 కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. క్యాటగిరి 1 లో సిరిపురం, జమలాపురం పాఠశాలలను ఎంపిక చేస్తున్నట్లు, వీటిని పూర్తిస్థాయిలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ గా అభివృద్ధి చేయాలని విద్యా కమిషన్ చైర్మన్ తెలిపారు. క్యాటగిరి 1 లోని 2 పాఠశాలల్లో 25 నుంచి 30 తరగతి గదులు ఉండేలా చర్యలు తీసుకోవాలని, కార్పోరేట్ స్థాయిలో తరగతి గదులను డిజైన్ చేయాలని, గ్రీన్ బోర్డు, డ్యూయల్ డెస్క్, ఫ్యాన్, లైట్లు ఏర్పాటు చేయాలని, తరగతి గదిలో వెంటిలేషన్ ఉండా లని, విద్యుత్ వైరింగ్ పక్కాగా జరగాలని అన్నారు. పాఠశాలలో పిల్లలు క్లాస్ రూమ్ వెళ్ళే వాక్ వే కలర్ ఫుల్ గా, ఆకర్షణీయంగా ఉండాలని అన్నారు.తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ లో గ్రంథాలయం, ల్యాబ్స్, స్పోర్ట్స్ సౌకర్యాలు కామన్ గా నిర్మించాలని తెలిపారు. పాఠశాలలో కాంపౌండ్ వాల్ తప్పనిసరిగా వుండాన్నారు. పాఠశాల అభివృద్ధి పనుల ప్రతిపాదనలు వేసే సమయంలో ఇంజనీరింగ్ అధికారులు జాగ్రత్తగా ఉండాలని, మార్కెట్ రేటుకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్దం చేయాలని అన్నారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ద్వారా అభివృద్ధి పనులు చేయాలని అన్నారు. ఈ కమిటీలో విద్యార్థుల తల్లిదండ్రులు మాత్రమే 30 మంది సభ్యులు ఉండాలని, వీరిలో 50 శాతం తప్పనిసరిగా మహిళలు ఉండాలని అన్నారు.



పాఠశాల అభివృద్ధి పనులను స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఆమోదించాలని, చెక్కుల ద్వారానే చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు.పాఠశాలలోని ఒక్కో విద్యార్థి నుంచి నామినల్ గా వేయి రూపాయల ఫీజు వసూలు చేసి స్కూల్ కార్పస్ ఫండ్ సృష్టించాలని, భవిష్యత్తులో ఎటువంటి మరమ్మత్తు పనులు, పాఠశాల నిర్వహణ కోసం ఆ నిధులు వినియోగించాలని అన్నారు. పీఎం శ్రీ, సమగ్ర శిక్ష అభియాన్, ఉపాధి హామీ నిధులను పాఠశాల అభివృద్ధి కోసం వినియోగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. సమీక్షలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు మధిర నియోజకవర్గం పరిధిలో ఉన్న 5 మండలాల్లో ఎంపిక చేసిన 11 ప్రభుత్వ పాఠశాలలను పైలెట్ ప్రాజెక్టు క్రింద సంపూర్ణంగా అభివృద్ధి చేయాలని అన్నారు. దీనిని ప్రత్యేక శ్రద్ధతో అమలు చేయాలని అన్నారు. 11 ప్రభుత్వ పాఠశాలలను ఎటువంటి పొరపాట్లు చేయకుండా ఆదర్శవంతంగా అభివృద్ధి చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పాఠశాల ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలని, డిప్యూటీ సీఎం ప్రత్యేక శ్రద్ధతో చేపట్టిన కార్యక్రమంలో ఎటువంటి నిర్లక్ష్యానికి ఆస్కారం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ, 11 పాఠశాలల్లో స్కూల్ మేనేజ మెంట్ కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. క్యాటగిరి 1 లో అభివృద్ధి పనులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. క్యాటగిరి 2 లో ఉన్న 9 పాఠశాలల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను పరిశీలించి నివేదిక తయారు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, విద్యా శాఖ ఈఈ విన్సెంట్ రావు, మండల విద్యా శాఖ అధికారులు, విద్యా శాఖ డిఈ లు, ఏఈ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీతో ప్రజలకు సేవలందించి ఉన్నత స్థాయికి ఎదగాలి....

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**- ఖమ్మం ఐ.టి. హబ్ లో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి డిజిటల్ ఇండియా మోడల్ సి.ఎస్.సి. శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





నిజాయితీతో ప్రజలకు సేవలందించి ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సిఎస్సి శిక్షణ పొందుతున్న ఎస్.హెచ్.జి. మహిళలకు సూచించారు.ఖమ్మం ఐ.టి. హబ్ లో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి డిజిటల్ ఇండియా మోడల్ సి.ఎస్.సి. శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం సందర్శించారు. జిల్లాలో 153 మంది స్వశక్తి మహిళా సంఘాల సభ్యులకు శిక్షణలో భాగంగా మొదటి విడత 70 మందికి తరుణి హాట్ సెంటర్ లో శిక్షణ ఇవ్వగా, మిగతా వారికి ఐ.టి. హబ్ లో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ద్వారా ఈడిపి., ఐటీ స్కిల్స్ పైన శిక్షణ కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కామన్ సర్వీస్ సెంటర్ శిక్షణ పూర్తి చేసుకుని గ్రామాలలో వ్యాపారవేత్తలుగా కెరియర్ ప్రారంభించనున్న ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు. సాంకేతికత విపరీతంగా పెరిగిందని, ప్రస్తుతం ఫోన్ ద్వారా ప్రతి ఒక్కరికి టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిందని, పట్టణాలకు మాత్రమే పరిమితం కాదని అన్నారు. కామన్ సర్వీస్ సెంటర్ సేవలను మరింత విస్తరించవచ్చని అన్నారు. ఆధార్ కార్డ్ అప్ డేట్, బ్యాంకింగ్ సేవలు, కేంద్ర ప్రభుత్వ పథకాలు, రవాణా టికెట్ బుకింగ్, పాస్ పోర్ట్ సేవలు , హెల్త్ కార్డ్ సేవలు వంటి అనేక రకమైన సేవలు మనం సిఎస్సి ద్వారా ప్రజలకు అందించవచ్చని అన్నారు. కామన్ సర్వీస్ సెంటర్ తో పాటు జిరాక్స్ సెంటర్, జనరల్ స్టోర్స్ వంటివి ఏర్పాటు చేసి వ్యాపార విస్తరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జీవితంలో ఆటంకాలు వచ్చినప్పుడు అధైర్య పడకుండా ముందుకు సాగాలని అన్నారు. గ్రామంలో నిజాయితీతో ప్రజలకు సేవలు అందిస్తే వ్యాపారం క్రమంగా పెరుగుతోందని అన్నారు. శిక్షణ పొందిన ప్రతి ఒక్కరు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ తెలిపారు. సి.ఎస్.సి ద్వారా మొదటి విడత శిక్షణ పొందిన మహిళలు మాట్లాడుతూ సిఎస్సీ సెంటర్ ద్వారా గ్రామాల్లో విస్తృతంగా, సంతృప్తికరంగా సేవలు అందిస్తామని, దీంతో పాటు గ్రామాల్లో చిన్న వ్యాపారాలు ఏర్పాటు చేసుకునేందుకు బ్యాంకు లింకేజీ రుణాలు అందించడంలో సహకరించాలని అన్నారు.అనంతరం సి.ఎస్.సి. దివస్ 16 సంవత్సరాల డిజిటల్ ఇన్ క్లూషన్ సందర్భంగా స్వయం సహాయక సంఘాల సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ కేక్ కట్ చేసి, ఎస్.హెచ్.జి. మహిళలకు బయోమెట్రిక్ డివైస్ లు అందజేశారు.ఈ కార్యక్రమంలో సి.ఎస్.సి. ప్రాజెక్టు మేనేజర్ బి. హరికృష్ణ కుమార్, టాస్క్ రీజనల్ మేనేజర్ అశోక్ కుమార్ నాయక్, ఖమ్మం ప్రాజెక్ట్ మేనేజర్ లు షేక్ ఫయాజ్, సురేష్ కుమార్, ఈడీపీ ట్రైనర్ బాలూ ప్రవరక్య, డిజి పే ఆధార్ సర్వీస్ మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# హ్యూమన్ రైట్స్ కమిటి మండల చైర్మన్‌గా చెక్కిలాల

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**



నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ పెనుబల్లి మండల చైర్మన్ గా ఉప్పల చిలక గ్రామానికి చెందిన చెక్కిలాల సందీప్ ను నియమించినట్లు స్టేట్ చైర్మన్ బద్దిపడగ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం జిల్లా చైర్మన్ పత్తికొండ శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చక్కిలాల సందీప్ మాట్లాడుతూ నియమ నిబంధనలు పాటిస్తూ సంస్థ లక్ష్యాల కోసం పనిచేస్తానన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకెళ్తానని పేర్కొన్నారు. పేదల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు.

# శాకాంబరి అవతారంలో పెద్దమ్మతల్లి

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జూలై 16) సింగరేణి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ పెద్దమ్మతల్లిని బుధవారం శాకాంబరిగా అలంకరించారు. ప్రతి ఏటా ఆషాఢమాసం బుధవారం అమ్మవారిని శాకాంబరిగా అలంకరిస్తారు. ఆలయ అర్చకులు మల్లిఖార్జునశర్మ ఆధ్వర్యంలో అమ్మవారిని కూరగాయలతో ఆలంకరించారు.ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. శాకంబరిగా అలంకరించిన అమ్మవారి దర్శనం కోసం భక్తులు తరలి వచ్చారు.కమిటీ అధ్యక్షులు పెర్ని వెంకటేశ్వర్లు,తురక నారాయణ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

# పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా దంపతులు



- 50 లక్షల రూపాయలతో బతుకమ్మ ఘాట్ ప్రారంభం.
- 40 లక్షలతో వ్యవసాయ గోదాము ప్రారంభం.
- విద్యార్థులకు షూస్ ,నోట్ బుక్స్ అందజేసిన మట్టా దంపతులు.
- ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మట్టా దంపతులు

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



సత్తుపల్లి మండల పరిధిలోని రేజర్ల గ్రామం లో పలు అభివృద్ధి కార్యక్రమాలను బుధవారం సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దయానంద్ విజయకుమార్ దంపతులు కలిసి రేజర్ల గ్రామం లో బి ఎమ్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారి కుమారుడు కాంగ్రెస్ నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి నిర్వహించిన పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.రేజర్ల గ్రామంలో గ్రామ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీతో ఎమ్మెల్యే మట్టా దంపతులకు ఘన స్వాగతం పలికినారు . పలు కార్యక్రమాల వివరాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి వారి సహకారంతో రేజర్ల గ్రామంలో సుమారు 40 లక్షలు రూపాయలు తో వ్యవసాయ గూడము ప్రారంభించి అనంతరం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పల్లె దవాఖా నూతన భవనమును,గ్రామంలో చెరువు వద్ద 50 లక్షలు రూపాయలతో బతుకమ్మ ఘాటును ప్రారంభించి రేజర్ల ప్రభుత్వ పాఠశాలలో బి ఎమ్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుబ్బారెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి , డాక్టర్ మట్టా దయానంద్ చేతులు మీదుగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు షూస్ మరియు సాక్సులను అందజేసి పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులు మధ్యాహ్న భోజనం చేసినారు. వారు మాట్లాడుతూ మా కష్ట సుఖాల్లో ఆనాటి నుండి ఈనాటి వరకు మాకు తోడునీడగా ఉన్న రేజర్ల గ్రామ ప్రజలకు అభివృద్ధిని అందిస్తామని హామీ ఇస్తున్నామని బి ఎమ్ ఆర్ ట్రస్టు ద్వారా కాంగ్రెస్ నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి రేజర్ల ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు ద్వారా పేద ప్రజలకు సహాయం అందిసు న్నందుకు వారిని వారి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభిన ందనలు తెలియ జేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మరియు రాష్ట్ర మంత్రివర్యులు బట్టి , తుమ్మల ,పొంగులేటి గారి ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజక వర్గంలో అభివృద్ధి మీ అందరి ఆశీస్సులు పరుగులు పెడుతుం దని, ఇంకా ఎంతో అభివృద్ధి చేయాల్సి ఉందని ప్రజల ఆశీస్సులతో అన్ని సమస్యలు పరిష్కరిస్తామని తెలియజే శారు.తెలంగాణ రాష్ట్ర



ప్రభుత్వం ఆదరణలో పేద ప్రజలకు అందుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు వివరివరించి మీరందరి చలిన ఈ ఎమ్మెల్యే పదవి మీ ఆశీస్సులతో వచ్చిందని, నిత్యం ప్రజలకు ఈ సత్తుపల్లి నియోజకవర్గంలో నిత్యం అందుబాటులో ఉంటామని తెలియజేస్తూ పాఠశాల చిన్నా రులు ఉద్దేశించి ప్రతి ఒక్కరు మంచిగా చదువుకోవాలని, పుట్టిన ఊరుకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని, చదును ఒక ఆయుధంగా చేసుకొని మన జీవితాన్ని మంచిగా మలుచుకోవాలని చిన్నారులకు తెలియజేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కష్టపడి జిల్లాలో 100% గెలిచి ముఖ్యమంత్రి కి గిఫ్ట్ గా ఇవ్వాలి అని ఇందిరమ్మ ప్రభుత్వం ఇచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతి ఇంట్లో ప్రతి వ్యక్తికి చేరవేసే బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తీసుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సింగరేణి పిఓ, గ్రామ ప్రజలు, వ్యవసాయ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు శాపంగా మారిన రాష్ట ప్రభుత్వ నిర్ణయాలు

- ఫీజురియంబర్స్మెంట్ అందని ద్రాక్షేనా
-ఫీజు బకాయిలు స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ కోసం రోడ్డెక్కిన విద్యార్థులు, -ఫీజులు విడుదల చేయకపోతే చదువులు కొనసాగేదెలా, -విద్యార్థుల పట్ల వివక్ష చూపిన ప్రభుత్వాలు మనుగడ సాధించలేదు, -ప్రభుత్వం దిగి రావాల్సిందేనని రోడ్డెక్కిన విద్యార్థులు విద్యార్థి సంఘాలు
-ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తత పోలీసులకు విద్యార్థి సంఘాల నాయకులకు మధ్య తోపులాట






**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ప్రభుత్వం విద్యార్థుల బోధనా రుసుములు, ఉపకార వేతనాలను తక్షణమే మంజూరు చేయాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఖమ్మం బుధవారం ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో హలో విద్యార్థి...చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తత ఏర్పడింది. పోలీసుల ను విద్యార్థి సంఘాల నాయకులకు తోపులాట జరిగింది. ఈ సందర్భంగా ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ గత నాలుగేళ్లగా ఫీజు రియంబర్స్మెంట్, ఉపకార వేతనాలను ప్రభుత్వం ఇవ్వడం లేదని, ప్రభుత్వం మారిన, పాలన మాత్రం అలానే ఉందని,విద్యార్థు పట్ల వివక్ష చూపిన ప్రభుత్వాలు మనుగడ సాధించలేదని అయన పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్స్ నాన్ ప్రొఫెషనల్ 2000 కోట్లు, ప్రొఫెషనల్ 4000 కోట్లు గాను పెండింగ్ ఉపకార వేతనాలు ఉన్నాయని,2021 -22 ప్రభుత్వం విడుదల చేసిన బకాయిలు 30 శాతం 2022 -23 గాను 20 శాతం2023 -24 ,2024-25,2025- 26మొత్తం. బకాయిలు ఉండడంతో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు పలుమార్లు నిరవధిక బంద్ నిర్వహించినా ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందనలేదని అయన విమర్శించారు.ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమను కనబరుస్తుందన్నారు.గత నాలుగు ఏళ్లుగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థులు ఎక్కువ శాతం ఫీజు రీయింబర్స్మెంట్ పై ఆధారపడి చదువుకుంటున్నారన్నారని, గత నాలుగేళ్లగా లక్షల సంఖ్యలో బీటెక్ డిగ్రీ విద్య వైద్యం ప్రొఫెషనల్ కోర్సులు కొనసాగిస్తున్నారని అన్నారు. ఎస్సీ ఎస్టీ విద్యార్థులు చదివే ఇంజనీరింగ్ కళాశాల కు పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ అందించాల్సిన అవసరం ఉందన్నారు ఈబిసి మైనార్టీ ఒక్కొక్క విద్యార్థికి 35000 ఫీజు రియంబర్స్మెంట్ అందించాల్సిన అవసరం ఉందన్నారు డిగ్రీ విద్యార్థులకు ఒక్కొక్క విద్యార్థికి సుమారుగా 18000 నుంచి 35 వరకు అందించాల్సి అవసరం ఉందన్నారు.ఈ విద్యా సంవత్సరం నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందని, అన్నారు.మొత్తం 8158 వేల కోట్ల రూపాయలు పెండింగ్ బకాయిలు ఉండడంతో విద్యార్థుల తీవ్రఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఫీజు,రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని, లేని పక్షంలో ఎమ్మెల్యేలు,ఎంపీలు మంత్రులు, ఇళ్లనుముట్టడిస్తామని అయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ సహాయ కార్యదర్శులు నాగుల మేర మధు శివ నాయక్ వంశీ జిల్లా నాయకులు మనోజ్ సురేష్ పవన్ వెంకటేష్ లక్ష్మణ్ నాగేంద్రబాబు గోపి నరేందర్ పావని మల్లికా జ్యోతి పాల్గొన్నారు.

## జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేసిన ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



బుధవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ నందు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా. సురేష్ నాయక్, వెంపట. రవి ఆధ్వర్యంలో సూర్యాపేట ఎం ఎల్ ఎ జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.నిన్న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై జగదీశ్వర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ బుధవారం రోజు పెద్ద ఎత్తున ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేల మంది మేలు కోరే మంచి మనసున్న పొంగులేటి .శ్రీనన్న పై జగదీశ్వర్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు ఇంకోసారి చేస్తే సహించేది లేదని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.శ్రీనన్న అంచల ంచెలుగా దుగుతున్నది చూసి ఓర్వలేకనే దుష్ప్రచారం చేస్తూ పబ్బం గడుపుతున్నారని దుయ్యబట్టారు. నిత్యం ప్రజలతో మమేకమయ్యే శ్రీనన్న పై నిందలు వేయడం హేయమైన చర్య అని ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడకపోతే జగదీశ్వర్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని సురేష్ నాయక్, వెంకట్. రవి అన్నారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు తెలంగాణ రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు హరిక నాయుడు,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు ధారావత్.రామ్మూర్తి నాయక్, కందుకూరు .వెంకట నారాయణ ,అం బటి.సుబ్బారావు, తమ్మినేని.నవీన్,బిఆజ్మీరా. అశోక్ నాయక్, బానోత్.కిషోర్ నాయక్,వెంపటి.రవి,పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్.కిరణ్ కుమార్,పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్లు, ఏ ఎం సి డైరెక్టర్లు,మున్సిపల్ కాంగ్రెస్ నాయ కులు,అనుబంధ సంఘాల కాంగ్రెస్ నాయకులు, మహిళాకాంగ్రెస్నాయకురాళ్ళు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలను సందర్శించిన ఎంఈఓ మరియు తాసిల్దార్

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖమ్మం రూరల్ ప్రాంతంలోని ఎంఇఓతో కలిసి కస్తూరిబా గాంధీ విద్యా లయం మరియు ఇంటర్మీడియట్ కళాశాలను సందర్శించిన తాసిల్దార్ రాంప్రసాద్ , భోజన సమయంలో విద్యార్థులను కలిసి మాట్లాడటం జరిగింది. మరియు బాత్రూమ్లు, మరుగుదొడ్లు, బియ్యం, భద్రపరచు గది, నిద్రపోవు గదులు, తాగునీటి సౌకర్యాలు, వంట గదులు, నీటి ట్యాంకులు శుభ్రపరచడం, విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారాన్ని నిర్వహించడం , బోధనా సౌకర్యాలు, పుస్తకాలు, నోట్



పుస్తకాలు మరి యు పాఠశాల యూనిఫామ్లతో సహా ప్రాథమిక కనీస సౌకర్యాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు . ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. తరగతులకు అనుగుణంగా టీచర్లు, లెక్చరర్లు అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఆయేషా బేగం పాల్గొన్నారు.



# డాక్టర్ కావాలన్నా ఓ విద్యార్థి కల నెరవేరేనే....వైద్య విద్యకు రెడీ...







**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** పేద– మధ్యతరగతి, జీవితాలకు వైద్య విద్య కలలాంటిది. అలాంటి వైద్య విద్యను చిన్ననాటి నుండే డాక్టర్ అవుతానాని తన తోటి స్నేహితుల్లో చెపుతూ ఆనంద పడుతుంటారు. అలాంటి కలను నెరవేర్చా లంటే ఎంతో కష్టపడి చదవాలి, అలాంటి కలను నెరవేర్చుకున్నది అన్నపురెడ్డిపల్లి మండలానికి చెందిన కంచు హరిప్రియ.....మండల పరిధిలోని రాజాపురం గ్రామానికి చెందిన కంచు వెంకటేశ్వరరావు – వెంకట కుమారి దంపతుల కుమార్తె హరిప్రియ, చిన్ననాటి నుండి ఎంబిబిఎస్ కావాలని కోరికతో పట్టుబట్టి ఎంతో కష్టపడి చదివి ఎంబీబీఎస్ సీటు సాధించింది. హరిప్రియ 10 సంవత్సరాల అప్పుడే తన స్నేహితులతో కలిసి ఆడుకునే సమయంలో డాక్టర్ ఆట ఆడుకుంటూ వైద్య పరీక్షలు చేస్తూ అందరిని ఆకట్టుకునేలా ఉండేది. చుట్టుపక్కల వారు హరిప్రియను డాక్టర్ విద్య అభ్యసించి గ్రామంలో డాక్టర్ అవ్వాలమ్మ అని కోరేవారు, అలా వాళ్ళ కోరిక హరిప్రియ లక్ష్యం గా మారి, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఎంబిబిఎస్ సీట్ సాధించింది.

**హరిప్రియ విద్యాభ్యాసం :–**

పదవ తరగతి వరకు సత్తుపల్లి కేటీఆర్ గౌతమ్ మోడల్ స్కూల్, ఇంటర్ ఖమ్మం కృష్ణవేణి కాలేజ్ లో చదివారు, ఒక సంవత్సరం పాటు లాంగ్ టర్మ్ కోచింగ్ చేసి 2025 నీటి ఫలితాల్లో 443 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 2334, జాతీయస్థాయిలో 132582 ర్యాంకుతో ఎంబిబిఎ స్ సీట్ సాధించింది. రాజాపురం గ్రామీణ ప్రాంతంలో పుట్టి పెరిగి గ్రామం నుండి ఏడు దశాబ్దాలలో మహిళలో ఎంబిబిఎస్ సీట్ సాధించి నందుకు గ్రామస్తులు ఆమె ను అభినందించి హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**–ఓ తండ్రి కోరిక నెరవేరినే... కంచు వెంకటేశ్వరరావు :–**

తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి వలన నేను ప్రభుత్వ పాఠశాలలో ఏడవ తరగతి వరకు చదువుకోగా, ఉన్నత చదువుల కొరకు వేరే గ్రామానికి వెళ్లి చదువుకోవడానికి సైకిల్ కొనడానికి ఆర్థిక స్తోమత లేక చదువు ఆపేశానని, కూతురిని కష్టపడి చదివించి ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని లక్ష్యంతో పేదరికం అడ్డు రాకుండా ఎంతో శ్రమించి, కూతురి డాక్టర్ కోరికను తీర్చాను, ఎంతోమంది ఆడపిల్ల కి చదువు ఎందుకు అని ఎగతాళి చేసిన, కూతురి లక్ష్యం కొరకు వారి మాటలను లెక్కచేయకుండా మనోధైర్యంతో నా వంతు కృషి చేశానన్నారు.

**–చిన్ననాటి నుండే డాక్టర్ :– స్నేహితురాలు బన్నె ప్రణవి:**

హరిప్రియ ది మాది పక్కపక్కన ఇల్లు అని, ఆమె ఆరో తరగతి, నేను మూడో తరగతి చదువుకునేదాన్ని, సెలవల లో మేము స్నేహితులతో కలిసి ఆడుకునేటప్పుడు డాక్టర్ ఆట ఆడుకునే వాళ్ళం అని, హరిప్రియ స్నేహితులందరికీ జ్వరం చూడడానికి ధర్మామీటర్, శతస్కోప్ తో పరీక్షలు చేసి చీటీలు రాసేదని, ఇప్పుడు నీటి ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 2334 ర్యాంకు సాధించి మరో నాలుగేళ్లలో నిజమైన డాక్టర్ గా మా ఊరు కి వస్తుందని, అలా అనుకోవడం తనకు ఎంతో గర్వంగా సంతోషంగా ఉంది. చిన్ననాటి కోరికను లక్ష్యంగా చేసుకొని విజయం సాధించిన హరిప్రియ ప్రతి ఒక్కరికి ఆదర్శం..

# సీతారామచంద్రస్వామి ఆలయాన్ని దర్శించుకున్న ఎన్నారై కుటుంబ సభ్యులు



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని మొండికుం ట గ్రామంలో నూతనంగా నిర్మా ణం జరిగిన సీతారామచంద్ర స్వామి ఆలయంను జాలే సుధా కర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. అమెరికా నుండి స్వగ్రామమునకు వచ్చి బుధవారం గ్రామంలోని నూతనంగా ఆలయ నిర్మాణం జరిగినటువంటి శ్రీ సీతారామచంద్ర స్వామి దర్శించుకుని ప్రత్యేకపూజా కార్యక్రమంలో పాల్గొ స్వామివారి ఆశీర్వాదాలు, తీర్థప్రసా దాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయం నిర్మాణం కానీ,ఆలయంలోని ఉపాలయాలు గాని చాలా బాగున్నాయని కొనియా డారు.గ్రామ ప్రజల చిరకాల కోరిక అయిన ఆలయ నిర్మాణం నకు సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేసారు. భవి ష్యత్తులో ఆలయ అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భావించారు. అలాగే వారిని కమిటీ సభ్యులు స్వాగతం పలికి, వారు అందించిన ఆలయ నిర్మాణ తోడ్పాటుకు ఆలయ కమిటీ సభ్యులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, చాలే రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి.లో "కృత్రిమ మేధ ప్రశంసా" దినోత్సవ వేడుకలు







**ఖమ్మం (సూర్య బ్యూరో):** ప్రపంచ గతిని మార్చగల శక్తి కృత్రిమ మేధకు ఉందని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. బుధవారం స్థానిక కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన కృత్రిమ మేధ ప్రశంసా దినోత్సవ వేడుకలలో పాల్గన్న కృష్ణ డిప్లొమా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ రేపటి భవిష్యత్తును నేటి ఆవిష్కరణలు నిర్ణయిస్తాయని తెలిపారు. ఇంటర్నెట్ తర్వాత విప్లవాత్మక మార్పులను కేవలం కృత్రిమ మేధనే సాధించగలి గిందని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమ ంలో సి.యస్.ఈ. (ఏఐ అండ్ ఎంఎల్) విభాగ అధిపతి డా. కె. స్ఫూర్తి మాట్లాడుతూ అతిచిన్న స్పామ్ ఫిల్టర్స్ నుండి అత్యంత కఠినమైన రోబోటిక్స్, సెల్ఫ్ డ్రైవింగ్ కార్స్ మరియు రక్షణ రంగంలో ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ప్రాముఖ్యతను తెలియజేసారు.కళాశాల సి.యస్.ఈ. విభాగపు అధిపతి డా. సుప్రియా మీనన్ తన ప్రెజెంటేషన్ ద్వారా మరి ంత లోతుగా విద్యార్థులకు ఏఐ ఉపయోగాలను వివరించారు. ఏఐ వలన భవిష్యత్తులో ఉద్యోగాల కొరత ఏర్పడదని కాని వాటి నైపుణ్యాల వలన ఉద్యోగ స్వభావం మారుతుందని అభిప్రాయపడ్డారు .ఆర్టిఫీషియల్ ఇంటి లిజెన్స్ ఒక సాధనం అని దానిని సమాజ శ్రేయస్సు కోసం మాత్రమే ఉపయోగించుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ సూచించారు. ఈ రోజులలో ఇంజనీరింగ్ కేవలం ఒక విభాగానికే పరిమితం కాదని, ప్రతి రంగంలోను కృత్రిమ మేధను జోడించటం అనివార్యం అని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు.ఈ కార్యక్ర మంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, డిప్లొమా ఇంఛార్జ్ జహీరుద్దీన్, వివిధ విభాగాల అధిపతులు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పేపర్ఏజెంట్" నండ్రు పద్మారావు"కి పాత్రికేయులు" ప్రజా సంఘాల నాయకుల"నివాళి







**వైరాసూర్యమేజర్ న్యూస్ః–** వైరాలో గత మూడు దశాబ్దా లుగా పేపర్ బాయ్ గా, పేపర్ ఏజెంట్గా, దర్జీగా, పని చేసిన నండ్రు పద్మారా వు. మంగళవారం సాయంత్రం ఏడు గంటలకు గుండెపోటుతో తన స్వగృహంలో మృతి చెందాడు వయస్సు 55 ఆయనకు భార్య ఇద్ద రు మగ పిల్లలు ఉన్నారు. విషయం తెలుసు కున్న సీనియర్ పాత్రికే యులు సామాజిక ఉద్యమ నేత గౌరవరపు జగ దీష్, సయ్యద్ అతావుల్లా, నందిగామ మనోహర్, అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లింగాల రవికుమార్, వైరా బ్రాహ్మణపల్లిలోని బోడేపూడి కాలనీ లో గల పద్మారావు ఇంటి వద్ద ఆయన భౌతిగాయానికి పూల మాలవేసి ఘన ముగా నివాళులర్పించారు. అనం తరం జగదీష్ మాట్లాడుతూ నండ్రు పద్మా రావు గత 30 సంవత్సరముల నుండి వైరాలో అన్ని పత్రికలకు ఉదయం నాలుగు గంటల నుండి ప్రతి ఇంటికి చేర వేసేవాడని ఆయన సేవలను గుర్తు చేశారు. వార్తలు సేకరించి రాసేది పాత్రికేయుడు అయితే పత్రికలను పాఠకుడి వద్దకు చేర్చేది మాత్రం పద్మారావు అని అన్నారు.మృదుస్వభావి అందరితో సౌమ్యంగా ఉండే మంచి మనిషి నిత్యం "నవ్వుతూ" నవ్విస్తూ" కనపడే పద్మారావు అకస్మాత్తుగా గుండెపోటుతో దుర్మరణం చెందటం బాధాకరమన్నారు, తదనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అతావుల్లా, గుడిమెట్ల మోహా న్రావు, గుడిమెట్ల రజిత,పరంపర సాంసోను, సంజీవరావు, వివిధపార్టీలనాయకులు పాల్గొన్నారు.

# నానో యూరియా వల్ల పర్యావరణానికి మేలు

## – జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య





**మధిర, సూర్య మేజర్ న్యూస్ :** నానో యూరియా వాడకం వల్ల మొక్కలకు కావలసిన పోషకాలు అందడమే కాకుండా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి డి పుల్లయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోనిసిరిపురం గ్రామంలో పత్తి పంటను పరిశీలించిన ఆయన నానో యూరియా క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లా డుతూ నానో యూరియా వాడకం వలన మొక్కకు పోషకాలు ఎక్కువ మోతాదులో అందుతాయని, నానో యూరియా వాడకం వలన ఖర్చు తక్కువగాను, పర్యావరణానికి ఎంతో మేలు కలుగుతుందని ఆయన తెలి పారు. నానో యూరియాను కలుపు మందులలో కలిపి పిచికారి చేయ వచ్చునని రైతులకు వివరించారు. అదేవిధంగా మధిర రైతు వేదికలో ఏ ఈఓ, ఏ ఓ లకు ఆయిల్ పామ్ పంటపై అవగాహన కార్యక్ర మం నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో మండల సహాయ వ్యవసాయ సం చాలకులు ఎస్ విజయ్ చంద్ర , వ్యవసాయ అధికారి కే సాయి దీక్షిత్ వ్యవసాయ విస్తరణ అధికారులు వేణు, గురుమూర్తి, రైతులు పాల్గొన్నారు

## నేడు ఉపాధికల్పనా శాఖ ఆధ్వర్యంలో జాబ్ మేళా

లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)- శ్రీరామచంద్ర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో గురువారం జాబ్ మేళా, ఉపాధికల్పనా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి .పద్మ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం పూర్ణచందర్, కెరీర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. అనిత తెలిపారు. ఇందులో భాగంగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ లో వివిధ విభాగాలలో మొత్తం 30 ఖాళీలకు ఉద్యోగాలున్నాయని కావున 18 నుండి 30 సం.ల నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. హాజరైయ్యే యువకులు సర్టిఫికెట్లు తీసుకొని కళాశాల సెమినార్ హాల్ కి ఉదయం10.00 కి హాజరు కావాలని తెలిపారు.

## ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన

**అమలుకు నోచుకోని కాంగ్రెస్ ప్రభుత్వ హామీలు**

**ప్రభుత్వం యువతను విస్మరించిందన్న చాంద్ పాషా**

**స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్**



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) - తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలను విస్మరించిందని ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ చాంద్ పాషా ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా ఏఐవైఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన, నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చాంద్ పాషా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని,రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేసారు.ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయాలని కోరారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించాలని,రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం యువత,విద్యార్థుల బలిదానలతో అధికారంలోకి వచ్చి హామీల అమలులో జాప్యం చేశారని,యువత వారికి అధికారానికి దూరం చేసి గుణపాఠం చెప్పారని గుర్తు చేసారు.గత పాలకుల తీరును కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభించకుండా విద్యార్థి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. విద్యార్థుల భవితవ్యాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం రూ 8వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ లను తక్షణమే విడుదల చేయాలని చాంద్ పాషా డిమాండ్ చేసారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే నిరసన, నిద్ర కార్యక్రమానికి యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## వికలాంగులకుఇచ్చినహామీలనువెంటనే అమలు చేయాలి



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ రూ 6వేలు, అన్ని రకాల పెన్షన్లు రూ 4వేలను అమలు చేయాలని జిల్లా ఇన్చార్జి ములకలపల్లి రవి మాదిగ ప్రభుత్వాన్ని బుధవారము డిమాండ్ చేశారు. టేకులపల్లి మండలం మండల పరిషత్ కార్యాలయంలో వి హెచ్ పిఎస్ , చేయూత పింఛన్ దారుల సమావేశం విహెచ్ పిఎస్ జిల్లా నాయకురాలు బోడ అమ్మి అధ్యక్షతన జరిగిందన్నారు. పెన్షన్ దారుల పెన్షన్లు ,పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24 న జిల్లా సదస్సును నిర్వహిస్తున్నామని ,ప్రతి గ్రామం నుండి ,పెన్షన్ దారులు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ జిల్లా సదస్సులో ముఖ్య అతిథిగామంద కృష్ణ మాదిగ పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు దేపంగి రమణయ్య మాదిగ ,డి సర్వేయ్య, రాజేష్, రమేష్, కృష్ణ, మోతి, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - మండలపరిధిలోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్ రైతు వేదిక భవనంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు బుధవారము ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య పంపిణీ చేసినట్లు మండల తాసిల్దార్ లంకపల్లి. వీరభద్రం తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలకు చెందిన 44 మంది అర్హులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనంతరం మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బేతంపూడి సొసైటీ అధ్యక్షులు లక్కినేని సురేందర్ రావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ సొసైటీకి పంట రుణాలకు రూ. 33 లక్షల మంజూరు

**సొసైటీ అధ్యక్షులు కొత్వాల**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- పాల్వంచ కో ఆపరేటివ్ సొసైటీ ద్వారా రైతులు పంట రుణాలకు గాను రూ 33 లక్షలు మంజూరు అయ్యాయని సొసైటీ అధ్యక్షులు, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం పాల్వంచ సొసైటీ కార్యాలయంలో పాలకవర్గం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ 2025-26 ఖరీఫ్ సీజన్ కు గాను డిసిసిబి ద్వారా ఇప్పటి వరకూ రుణాలు పొందని కొత్త వారికి, సొసైటీ ద్వారా రుణాలు తీసుకున్న రైతులకు వారి అర్హత ప్రకారం అదనంగా ఇచ్చుటకు కేటాయించారన్నారు. కొత్తగా రుణాలకు దరఖాస్తు చేసుకునే రైతులు ఆగస్టు 1 తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని కొత్వాల అన్నారు. రైతులు తమ భూమి వివరాలతో పట్టాదారు పాసుబుక్, 1- బి, పహానీ, ఈసి, నో డ్యూస్, ఆధార్ తో పాటు నాలుగు ఫోటోలు సొసైటీ కార్యాలయంలో ఇవ్వవచ్చని అన్నారు.సొసైటీ ద్వారా రైతులకు ఎమ్మార్పీ ధరలకే ఎరువులు, సబ్సిడీపై విత్తనాలు పంపిణీ, ధాన్యం కొనుగోలు, సభ్యులకు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం, రుణాల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపడుతున్నామని కొత్వాల అన్నారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల అన్నారు. ఈ సమావేశంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామ్మోహనరావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, సామా జనార్దన్ రెడ్డి, మైనేని వెంకటేశ్వరరావు, జరబన సీతారాం బాబు, భూక్య కిషన్, నిమ్మల సువర్ణ, బర్ల వెంకటరమణ, సొసైటీ సీఈఓ జి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల నిరీక్షణకు తెర

**రేషన్ కార్డులు, మహిళలకు వడ్డీలేని రుణాల పంపిణీకి రంగం సిద్ధం**

**ఇల్లందుకు రానున్న మంత్రులు పొంగులేటి, సీతక్క**

**సభాస్థలి ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య**

ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)- రాష్ట్రంలోని నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు దక్కాలంటే రేషన్ కార్డే కీలకం. ఏన్నోఏళ్ళ నుండి నూతన రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారుల నిరీక్షణకు తెరపడనుంది. ఈ మేరకు లబ్ధిదారులకు రేషన్ కార్డు, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలను పంపిణీ చేయనున్న తరుణంలో గురువారం మధ్యాహ్నం ఒంటిగంటకు పట్టణంలోని సింగరేణి గ్రౌండ్లో నిర్వహించే బహిరంగసభకు ముఖ్యఅతిథులుగా రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ధనసరి అనసూర్య, ఎంపీ బలరాం నాయక్ లు ఇల్లందుకు రానున్నారు. ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం సభాస్థలి ఏర్పాట్లను ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య పరిశీలించి



ఆర్గనైజింగ్ కమిటీకి పలుసూచనలు చేశారు. దాదాపు ఐదువేలమంది హాజరయ్యే ఈ బహిరంగసభకు ప్రజలు, లబ్ధిదారులు, కాంగ్రెస్ శ్రేణులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోరం సురేందర్, ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు, మండల మాజీ వైస్ ఎంపిపి మండలరాము, మండలపార్టీ అధ్యక్షులు పులిసైదులు, టేకులపల్లి సొసైటి చైర్మెన్ లక్కినేని సురేందర్, నాయకులు మాడుగుల సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, అరెం కిరణ్, తాటి బిక్షం, చిల్లా శ్రీనివాసరావు, గణేష్, ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఈసం లక్ష్మణ్, మూతిక్రిష్ణ, బండి ఆనంద్, దండుగుల శివ పాల్గొన్నారు.

## జగదీష్ రెడ్డి ..ఖబడ్దార్



**పొంగులేటి కాలి గోటికి సరిపోవు**

**స్థాయి మరచి మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదు**

**కాంగ్రెస్ నేతలు**

**జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం**

కొత్తగూడెం ఆర్సి,సూర్య(మేజర్ న్యూస్)- తెలంగాణ ఉద్యమాన్ని అడ్డు పెట్టుకుని కోట్లు వెనకేసుకున్న జగదీష్ రెడ్డి కి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని విమర్శించే స్థాయి లేదని మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, కోనేరు పూర్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చికటి కార్తీక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద కాంగ్రెస్ పార్టీ అభిమానుల ఆధ్వర్యంలో జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసారు. అనంతరం వారు మాట్లాడుతు పొంగులేటి నల్గొండ జిల్లాలో ఆయన ఎలాంటి వారో అందరికి తెలుసని బీఆర్ఎస్ హయాంలో అధికారాన్ని దుర్వినియోగం చేసిన జగదీశ్ రెడ్డి గతంలో రబ్బర్ చెప్పులు, డొక్కు స్కూటర్పై తిరిగిన వ్యక్తి లక్షల కోట్లు ఎలా సంపాదించాడో అందరికి తెలుసన్నారు. మోటార్ లు దొంగతనం చేసిన జగదీష్ రెడ్డి గత ప్రభుత్వ పాలనలో కెసిఆర్ కు మందు గ్లాసులు అందిస్తు వేల కోట్లు దోచుకున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సమయంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాళ్ళు మొక్కి అవసరాలు తీర్చుకున్న జగదీష్ రెడ్డి మరోసారి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురించి కారుకూతలు కూస్తే జగదీష్ రెడ్డి నాలుక తెగ కోస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైల్వే, టెలికాం బోర్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, బోదాసు కనకరాజు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్స్ ఎండి రజాక్, పితాంబరం, మాజీ కౌన్సిలర్స్ తలుగు అనిల్, సుందరరాజు, పరమేష్ యాదవ్, సుజాతనగర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, చుంచుపల్లి మండల మాజీ కన్వోన్ కిషన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జయప్రకాశ్, మాధవ్ రావు, బండ వెంకటేశ్వర్లు, పైడా ప్రసాద్, చిమట నాగేశ్వరావు, లోసెట్టి నాగార్జున, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు హైమావతి, వాణి రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల సత్యనారాయణ రెడ్డి, తాటి పవన్, గులాం మతిన్, రామ్మూర్తి, వాంకుడోత్ శ్రీకాంత్, సాయిప్రకాష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పీడిత ప్రజల కోసం పోరాటం చేసిన యోధులుఎల్లన్న, చంద్రశేఖర్, గండి యాదగిరి






## మాస్ లైన్ కేంద్ర కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్, పోటు రంగారావు

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) -** రాయల చంద్రశేఖర్, ఎల్లన్న,యాదన్న లు తమ జీవితమంతా పీడిత ప్రజల పక్షాన నిలబడి సోషలిస్ట్ విప్లవం కోసమే జీవితం అంతా పోరాడారని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. నేడు దేశంలో బీజేపీ ఆర్ఎస్ఎస్ లు మైనార్టీలను శత్రువులుగా ఎంచుకొని వేటాడి చంపుతున్నారని, పౌర ప్రజాస్వామిక హక్కులను కాల రాస్తూ దాడులకు తెగపడుతూ భారత రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్నారని, దేశంలో ఒక్క శాతం ఉన్న కార్పొరేట్ శక్తులకు దేశ సంపద సహజ వనరులను తాకట్టు పెడుతూ ప్రశ్నించిన వారిని అర్బన్ నక్సలైట్లుగా ముద్ర వేసి జైల్లో కుక్కుతున్నారని అన్నారు. పక్కనే ఉన్న బస్తర్ చతిస్గడ్ ఏరియాలో అమాయక ఆదివాసులను చంపుతూ రక్తంపుటేరులు పారుస్తున్నారని మధ్య భారతంలో భారత రాజ్యాంగం అమలు కావడంలేదన్నారు. రైతు ఉద్యమాలను, కార్మిక ఉద్యమాలను నీరుగారుస్తూ హక్కుల కాలరాస్తున్న సందర్భంలో కామ్రేడ్ చంద్రశేఖర్ మరణించడం రైతు ఉద్యమాలకు సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీకి తీరని లోటని వారు అన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ అధ్యక్షత వహించగా సిపిఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య,రమక్క,కేజీ రామచందర్,చిన్న చంద్రన్న, చంద్రశేఖర్ జీవిత సహచరి విమల, కెచ్చల రంగారెడ్డి,ముద్ద బిక్షం, నాయిని రాజు, జగ్గన్న,అమర్ల పూడి రాము, అజ్మీర బిచ్చ, కొత్తపల్లి రవి, జాటోత్ కృష్ణబుర్ర వెంకన్న, యాకూబ్ శావలి, రేస్ బోసు, పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

### స్థూపాల ఆవిష్కరణ.. పట్టణంలో భారీ ర్యాలీ ...ఎరుపెక్కిన ఇల్లందు

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు రాయల చంద్రశేఖర్ ప్రధమ వర్ధంతి సందర్భంగా స్థానిక జెకె కాలనీలో ఏర్పాటుచేసిన స్మారక స్థూపాన్ని కేంద్ర కమిటీ కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్, రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు లు ఆవిష్కరించారు. అనంతరం జెకె కాలనీ నుండి పెద్ద ఎత్తున ఊరేగింపుగా బయలుదేరి ప్రభుత్వ ఆసుపత్రి, జగదాంబ సెంటర్, పాత బస్టాండ్ ల మీదుగా ఎల్లన్న భవన్ కు ర్యాలీ చేరుకుంది. అనంతరం ఎల్లన్న భవన్ ఆవరణలో ఏర్పాటుచేసిన రాయల చంద్రశేఖర్ స్మారక స్థూపాన్ని ప్రారంభించారు.

# ఐఎఫ్‌టియు ఏరియా కమిటీ ఎన్నిక ఏకగ్రీవం




**టేకులపల్లి, సూర్య(మేజర్న్యూస్)-** టేకులపల్లి మండల ఐఎఫ్‌టియు ఏరియా కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైనట్లు బుధవారం నాయకులు తెలిపారు.అధ్యక్ష,కార్యదర్శులుగా బోడ మంచా, డి ప్రసాద్‌లను ఎంపిక చేసినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కొక్కు .సారంగపాణి తెలిపారు. సంఘటిత ,అసంఘటిత రంగంలో ,కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుందని అన్నారు. హమాలి, భవన నిర్మాణం, సింగరేణి, గ్రామపంచాయతీ, కేజీబీవీ, ఆశ, ఆటో అండ్ మోటార్ తదితర విభాగాల్లో కార్మికులు, ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ , కార్మికులకు కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని, ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని, గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, హమాలి, భవన మోటార్ కార్మికులకు సమీక్ష బోర్డు ఏర్పాటు చేసి ,పటిష్టంగా అమలు చేయాలని, కార్మికులకు రూ 9 వేలు పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏరియా ఉపాధ్యక్షులుగా మూడు బిచ్చు, మేకల వినోదు, సహాయ కార్యదర్శిలుగా దేగట్టి లాలయ్య, కానుగుల వెంకన్న కోశాధికారిగా బండారి మధుల తోపాటు తొమ్మిది మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కానుగుల వెంకన్న, ధరావత్ బావుసింగ్ , జినక ప్రసాద్, నాను, తార్య, లింగ , కత్తుల ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేయాలి

## కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ



**కొత్తగూడెం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్) -** న్యాయవాదుల సంక్షేమానికి కొత్త కోర్టులు,హెల్త్ కార్డులు, గృహ స్థలాల కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంగా నూతన న్యాయస్థానాల ఏర్పాటుకు కృషి చేయాలని కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ కోరారు.బుధవారం న్యాయవాదుల సంఘం లైబ్రరీ హాల్ నందు కాంగ్రెస్ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు వెల్లంకి వెంకటేశ్వరరావు అధ్యక్షతన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు మోతుకురీ ధర్మారావు, నాగ సీతారాములు, రాజ్యాంగ పరిరక్షణ రాష్ట్ర కమిటీ సభ్యులు జే.బీ.శౌరి, జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఉమ్మడి జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావుల ద్వారా ప్రభుత్వం దృష్టికి ఈ విషయాలను తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఎస్సీ-ఎస్టీ కోర్టు,ఫ్యామిలీ కోర్టు,లేబర్ కోర్టు వంటి నూతన న్యాయస్థానాల ఏర్పాటుకు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు.ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ల, గవర్నమెంట్ ప్లీడర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, కొత్తగా నోటరీ నోటిఫికేషన్ విడుదల చేయాలని, 2019 తర్వాత ఎన్రోల్ అయిన ప్రతీ న్యాయవాదికి హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, ప్రస్తుతం ఉన్న హెల్త్ కార్డ్ ల పరిమితిని రెండు లక్షల నుంచి ఐదు లక్షల రూపాయలకు పెంచాలని కోరారు. అలాగే అర్హులైన న్యాయవాదులకు గృహ స్థలాలు మంజూరు చేయాలని,న్యాయవాదుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు ప్రభుత్వం సంకల్పబద్ధంగా ముందుకు వస్తుందని, నూతన న్యాయస్థానాల ఏర్పాటుతో పాటు వాటికి సంబంధించిన న్యాయసౌధాల నిర్మాణం,న్యాయమూర్తుల నివాస గృహాల నిర్మాణం కోసం ప్రయత్నాలు ప్రారంభిస్తామని సన్మాన గ్రహీతలు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భాగం మాధవ్ రావు,రేపాక వెంకటరత్నం, పలివెల సాంబశివరావు, వి.వి.సుధాకర్ రావు, వై.వి.రామారావు, రావి విజయ్ కుమార్, ఊట్ల రాజేశ్వరరావు, ఎర్రపాటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ స్కీమును అందించడమే పిఆర్‌టియు బాధ్యత

## ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** ఉపాధ్యాయులకు మెరుగైన పిఆర్ సిఅందించి, నగదు రహిత హెల్త్ కార్డులను అందించే బాధ్యత పిఆర్‌టియు సంఘానికి ఉందని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి.శ్రీ పాల్ రెడ్డి అన్నారు. బుధవారం టేకులపల్లి మండలం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బిసి గురుకుల పాఠశాల లలో పర్యటించి పిఆర్‌టియు సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర బాధ్యులు ధనికొండ శ్రీనివాస్, తన్నీరు శ్రీనివాస్, దశమ్ బాబు, విజయ నిర్మల, శ్రీనివాస్ రెడ్డి , పిఆర్‌టియు భద్రాద్రి జిల్లా అధ్యక్షులు నరసయ్య, అసోసియేట్ అధ్యక్షులు రవీందర్, టేకులపల్లి మండల ప్రధాన కార్యదర్శి రమేష్ బాబు, మండల నాయకులు రమణ, బాలాజీ, లక్ పతి, ధనలక్ష్మి, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ గారు... సచార్ కమిటి నివేదిక చదవండి

## బీసీల జాబితా నుండి బీసీ ముస్లిం లను ఎలా తొలగిస్తారు?

## ఇదేనా సబ్ కే సాత్ సబ్ కా వికాస్ !

## రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి




**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)-** బీసీల జాబితా నుండి ముస్లిం లను తొలగించాలని కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కోరటం అన్యాయం అని రాష్ట్ర మైనార్టీ నాయకులు, కొత్తగూడెం ఉర్దూ ఘర్ చైర్మన్ డాక్టర్ నయీమ్ ఖురేషి ఆవేదన వ్యక్తం చేశారు. దేశం లో ముస్లిం లు ఆర్థికంగా, సామాజికంగా ఏంతో వెనుకబడి ఉన్నారని చెప్పారు.సచారా కమిటీ నివేదిక ఒక్క సారి బండి సంజయ్ చదువుకోవాలని ఖురేషి సూచించారు. పలు కమిటీలు ముస్లిం ల వెనుకబాటుపై నివేదికలు ఇచ్చాయాని వాటి సిఫార్సులు అమలు చేయటం లో బండి శ్రద్ధ చూపాలన్నారు. అప్పుడే ప్రధాని మోడీజీ నిత్యం చెప్పే సబ్ కే సాత్ సబ్ కా వికాస్ సాధ్యం అవుతుందన్నారు. ఇప్పటికైనా సంజయ్ వ్యాఖ్యలు ఉప సంహారించుకోవాలన్నారు. దళితుల కంటే ముస్లిం లు వెనుకబడి ఉన్నారన్నారు. ప్రభుత్వ సర్వీసుల్లో ముస్లిం ల వాటా చాలా తక్కువగా ఉందన్నారు.

# వానలు కురవాలి...పంటలు పండాలి వరుణ దేవుడా



**ఆళ్లపల్లి /గుండాల, సూర్య(మేజర్ న్యూస్) -** వానలు కురవాలి విరివిగా పంటలు పండాలి వరుణ దేవుడా అంటూ మండల కేంద్రంలోని బొడ్రాయికి 108 వెన్నెల నీటితో స్థానిక రైతులు అభిషేకాలు నిర్వహించి సంబరాలు చేశారు. వర్షాలు లేక విత్తిన విత్తనాలు మొలకెత్తక రైతులు బెంబేలెత్తుతున్నారు. ఇప్పటికే విత్తనాల కోసం ఎరువుల కోసం అప్పులు చేసి సాగు చేస్తున్న రైతన్నలకు. అప్పుల భారంతో పాటు వరుణ దేవుడ కరుణించక దిక్కుతోచని స్థితిలో రైతులు ఉన్నారు. అనాదిగా బొడ్రాయికి మైసమ్మకు సంబరాలు జరుపుతే వర్షాలు కురుస్తాయని నమ్మకం అదే క్రమంలో మండల కేంద్రంలోని స్థానిక రైతులు అబ్బు నాగేశ్వరరావు నరెడ్ల వెంకన్న ఆధ్వర్యంలో అల్లపల్లి బొడ్రాయికి 108 బిందెల నీటితో డప్పు వాయిద్యాల మధ్య అభిషేకం నిర్వహించి వానలు విరివిగా కురవాలని పంటలు బాగా పండాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కందిమల్ల రవి, నరేడ్ల ప్రవీణ్ కుమార్ వర్మ, అబ్బు సమ్మయ్య, నరెడ్ల శ్రీను, పానుగంటి నరసింహారావు, కందిమల్ల రాజు దేవేంద్రం, శోభన్, నరేడ్ల వెంకన్న, నరసింహారావు, సత్యం, కందిమల్ల స్వరూప, నరసింరత్నం, భవాని, రమాదేవి, ఉమాదేవి, అనసూర్య, సరిత, సుధారాణి, ఝాన్సీ, మందాకిని, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళ శక్తి సంబరాలు ప్రభుత్వమే నిర్వహించాలి

## వడ్డీ లేని రుణాలు తక్షణమే మహిళా అకౌంట్స్‌లలో జమ చేయాలి

### ఐద్వా మండల కార్యదర్శి అమల



ములకలపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– ఇందిరా మహిళా శక్తి సంబరాలు ప్రభుత్వమే నిర్వహించాలని ఐద్వా మండల కార్యదర్శి పాయం అమల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వడ్డీ లేని రుణాలు రాష్ట్ర ప్రభుత్వం మహిళల అకౌంట్స్‌లలో తక్షణమే జమ చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరా మహిళా శక్తి సంబరాలను స్వయం సహాయక సంఘాల పథకాల కోసం జరిగే సమావేశాలను ప్రభుత్వ కార్యాలయంలోని నిర్వహించాలన్నారు. ఇందిర మహిళ శక్తి సంబరాలకు రాష్ట్ర ప్రభుత్వమే నిధులు కేటాయించి నిర్వహించాలన్నారు. ఇందిరా మహిళా శక్తి సంబరాలను కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించడం సభబు కాదని హెచ్చరించారు. ప్రతి గ్రామ సమైక్యకు ప్రభుత్వమే నిధులు కేటాయించి ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించాలన్నారు. మహిళా గ్రూపుల దగ్గర డబ్బులు వసూలు చేస్తే సహించబోమని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇందిరా మహిళా శక్తి సంబరాలు చేయడం కాదు మహిళ గ్రూపులను బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు మేకల అనసూయ, సమ్మక్క, పద్మావతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ బాయ్స్ హాస్టల్ వార్డెన్ శ్రీధర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి

## అసాంఘిక కార్యకలాపాలు సాగిస్తున్న హాస్టల్ వార్డెన్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలి

### ఎస్ఎఫ్ఐ మండల నాయకులు కోర్సా ధనుష్ డిమాండ్




ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– ఎస్సీ బాయ్స్ హాస్టల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ విద్యార్థులను వేధించిన వార్డెన్ శ్రీధర్ ను తన స్నేహితులు ఇద్దరిని వెంటనే అరెస్ట్ చేయాలని ఎస్ఎఫ్ఐ మండల నాయకులు కోర్సా ధనుష్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ఎస్సీ బాయ్స్ సంక్షేమ హాస్టల్ విద్యార్థులతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో ఎస్సీ బాయ్స్ హాస్టల్ రెండో అంతస్తు బిల్డింగులో హాస్టల్ వార్డెన్ తన స్నేహితులతో ఇద్దరు వ్యక్తుల తో కలిసి మద్యం బాటిల్ తీసుకొచ్చి మద్యం సేవించి సౌండ్ బాక్స్ పట్టుకొని పెద్ద పెద్ద గా చిందులు,గంతులు, డ్యాన్స్ వేస్తూ విద్యార్థులకు ఆటంకం కలిగిస్తు విద్యార్థులపై బెదిరింపులకు పాల్పడిన హాస్టల్ వార్డెన్ తన స్నేహితులను వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ సంక్షేమానికి బియ్యం కోడిగుడ్లు పప్పు ఇతర సామాగ్రిని బయట షాపులలో అమ్ముకుంటూ మద్యం సేవించి వచ్చి విద్యార్థులతో వెట్టి చాకిరి చేపించుకుంటూ విద్యార్థులకు సరైన భోజనం పెట్టలేదని విద్యార్థులు క్రమ దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. మద్యం సేవించి మద్యం మత్తులో విద్యార్థులపై విచక్షణ రహితంగా ప్రవర్తించిన వార్డెన్ శ్రీధర్ తన స్నేహితులు ఇద్దరి వ్యక్తుల పై విద్యా హక్కు చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. హాస్టల్లో మద్యం పాల్ గుట్కా సిగరెట్ వంటి మత్తు పదార్థాలతో ప్రతిరోజు హల్చల్ చేసేవారని విద్యార్థులు తెలుపుతున్నారని అన్నారు. పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించాల్సింది పోయి విద్యార్థులతో మద్యం సీసాలు తెప్పించుకోవడం ఏమిటని ప్రశ్నించారు. వార్డెన్ శ్రీధర్ తన స్నేహితులు ముగ్గురు కలిసి విద్యార్థులను అసభ్యకరంగా బూతులు తిడుతూ మేము చెయ్యకపోతే చంపేస్తామంటూ బెదిరిస్తూ చిన్నారులను భయభ్రాంతులకు గురి చేశారని విద్యార్థులు తమ దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. మద్యం మత్తులో విద్యార్థులను ర్యాగింగ్ పేరుతో ఇబ్బందులకు గురి చేసే వారిని వినకపోతే కర్రలతో కొట్టేవారని విద్యార్థులు తెలుపుతున్నారని అన్నారు. ఇన్ని రోజులపాటు విద్యార్థులు భయం గుప్పెట్లో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ చదువుతున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. విద్యార్థులు మాట వినకపోతే భయభ్రాంతులకు గురి చేసే వారని లేకపోతే చంపేస్తామంటూ బెదిరించేవారని విద్యార్థులు తమ దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో ఆత్మవిశ్వాసంతో పిల్లలను హాస్టల్లో చేర్పిస్తే తల్లిదండ్రులుగా వివరించాల్సిన వార్డెన్ కషాయవాడిగా ప్రవర్తిస్తే విద్యార్థులు ఏమైపోవాలని ప్రశ్నించారు. హాస్టల్లో అసాంఘిక కార్యకలాపాలు సాగించిన హాస్టల్ సామాగ్రిని అక్రమంగా అమ్ముకున్న వార్డెన్ తో పాటు తన స్నేహితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను సమీకరించి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమ పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాటి దివ్య,అపూర్వ,మంగరాజు, అభిలాష్,రాహుల్, అన్వేష్, నిఖిల్, సుజిత్, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

### సి ఎండీ ఎన్.బలరామ్

## అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్







కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) – హైదరాబాద్ సింగరేణి భవన్, సింగరేణి ప్రధాన కార్యాలయం నుండి బుధవారం సింగరేణి అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ ల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ఎ న్.బలరామ్, డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు, సంస్థ కార్మికులకు సంబంధించిన అంశాలపై సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో కార్మికులకు సంబంధించిన సమస్యలను జాప్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని, త్వరితగతిన పూర్తి చేయాలని , విధులకు గైర్హాజరు అయ్యే కార్మికులు సక్రమం గా విధులకు హాజరయ్యేలా కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆదేశించారు.అనంతరం డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు, 11ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధిపతులతో ఏరియాల వారీగా విధులకు గైర్హాజరు అవుతున్న ఉద్యోగులకు తీసుకునే క్రమశిక్షణాచర్యలపై, కారుణ్య నియామకాల ద్వారా నియామకమైన మహిళా ఉద్యోగులకు నిర్దిష్టమైన పనులను కేటాయించే విషయం పై, పదవీ విరమణ పొందే ఉద్యోగుల సిఎంపిఎఫ్, పెన్షన్ క్లెయిమ్, గ్రాట్యుటీ, సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డులు, కారుణ్య నియామకాలు,ఏరియాల వారీగా గల క్వార్టర్స్ వివరాల వంటి అంశాలపై సమీక్షించారు. అలాగే కార్మికుల సంక్షేమానికి సంబంధించి ఎటువంటి ఫైల్స్ పెండింగ్ లో ఉంచకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కార్మిక సంక్షేమం విషయం లో ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదు అని చెప్పారు.ఈ సమీక్షా సమావేశం లో జీఎం (సి డి ఎన్) ఈ డి (కోల్ మూవ్మెంట్) ఎస్ డి ఎం. సుభాని, జీఎం(పర్సనల్) ఇర్, పిఎం కవిత నాయుడు, జీఎం(పర్సనల్) ఆర్‌సి బెనెడిక్ట్ నికోలస్, జీఎం(పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, జీఎం(పర్సనల్) ఈఈ సెల్ ఏజీఎం మురళీధర రావు, ఏజీఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, డిజీఎం(పర్సనల్) లు కే.అజయ్ కుమార్, కేసా నారాయణ రావు మరియు 11 ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధిపతులు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలి



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నేతల సమావేశంలో కేటీఆర్




కొత్తగూడెంసింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)– తెలంగాణ భవన్‌లో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నేతల సమావేశం బుధవారం జరిగింది.ఈ సమావేశంలో కేటీఆర్ పలు సూచనలు చేసారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పార్టీకి అనుబంధంగా అనేక కార్యక్రమాలను చేపట్టాలని. ఈ దిశగా సింగరేణి ప్రాంతంలో ఉన్న పార్టీ ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జీలు, మాజీ మంత్రులతో సమన్వయం చేసుకోవాలన్నారు.తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కోసం పార్టీ తరఫున ఇంచార్జీ గా ఇకపై తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం వ్యవస్థాపక సభ్యులు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వ్యవహరిస్తారన్నారు. కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యకలాపాలను పార్టీ తరఫున ముందుకు తీసుకుపోవాలన్నారు.సింగరేణి సమస్యలపై మరింత పెద్దఎత్తున పోరాటం చేయాలన్నారు.సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేదాకా ప్రభుత్వంపై ప్రజాక్షేత్రంతో పాటు అనేక ఇతర రూపాల్లో ఒత్తిడి తీసుకురావాలన్న నిర్ణయం తీసుకున్నారు. పది సంవత్సరాల భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ హయాంలో సింగరేణి కార్మికుల కోసం, సింగరేణి సంస్థ కోసం చేసిన అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా కార్మికుల్లోకి తీసుకుపోవాలన్నారు.పది సంవత్సరాల కాలంలో సింగరేణి తో పాటు ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలన్న ఏకైక లక్ష్యంతో కేసీఆర్ పనిచేశారని తెలిపారు. బిఆర్ఎస్ కేవలం రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడం మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణలను తీవ్రంగా వ్యతిరేకించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అడ్డగోలుగా అమలు చేయడానికి వీలుకాని హామీలు ఇచ్చిన తీరుగానే సింగరేణికి కూడా మోసం చేసిందని, ఈ అంశాలను కార్మికుల దృష్టికి తీసుకుపోవాలన్నారు. సింగరేణి గనుల ప్రైవేటీకరణ కోసం బీజేపీతో కలిసి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలపై గళమెత్తలన్నారు.తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘానికి పార్టీ పూర్తిస్థాయిలో మద్దతు సహకారం అందిస్తుందని, కార్మికులకు ఎలాంటి కష్టం వచ్చినా అండగా నిలబడుతుందన్నారు. కార్మికుల కోసం పార్టీ లీగల్ సెల్ కూడా పూర్తిస్థాయి అండగా ఉంటుంది... ఏ కార్మికునికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసిన...చట్టబద్ధంగా ఎదుర్కొనేందుకు పార్టీ లీగల్ సెల్ సహకారం అందిస్తుందన్నారు. త్వరలోనే సింగరేణి ప్రాంతంలో తెలంగాణబొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం ఉంటుంది. ఈ సమావేశంలోతెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి, కాపు కృష్ణ చీఫ్ జనరల్ సెక్రెటరీ, సురేందర్ రెడ్డి జనరల్ సెక్రెటరీ, మాదాసు రామ్మూర్తి వర్కింగ్ ప్రెసిడెంట్, నూనె కొమరయ్య సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పార్లపల్లి రవి, అధికార ప్రతినిధి, వైస్ ప్రెసిడెంట్లు వడ్డేపల్లి శంకర్, ఐలి శ్రీనివాస్, నాగెల్లి సాంబయ్య, బండి రమేష్, మేడిపల్లి సంపత్, బడితల సమ్మయ్య, నాగెల్లి వెంకటేశ్వర్లు, గడప రాజయ్య, తుమ్మ శ్రీనివాస్, హుస్సేన్, పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం 17, జూలై, 2025

# కొత్తగూడెం, ఇల్లందు ఏరియాలకు సంయుక్తంగా రక్షణ త్రైపాక్షిక సమీక్షా సమావేశం





కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)- కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ ఆర్.సి.ఓ. ఏ క్లబ్ హాలో బుధవారం కొత్తగూడెం, ఇల్లందు ఏరియాలకు సంయుక్తంగా 19వ , 17వ రక్షణ త్రైపాక్షిక సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినది.ఈ సమావేశం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంనకు సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్,ప్లానింగ్) కే. వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించటం జరిగింది. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, గని ప్రమాదాలలో మరణించిన వారికి మౌనం పాటించారు. రక్షణ గురించి ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం కొత్తగూడెం ఏరియా సేఫ్టీ అధికారి ఎం. వెంకటేశ్వర రావు గారు గత 18వ రక్షణ సమావేశ మినిట్స్ పై ఏరియాలో రక్షణపై తీసుకుంటున్న చర్యల గురించి, ప్రమాదాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు మరియు 12వ నేషనల్ సేఫ్టీ కాన్ఫరెన్స్ మినిట్స్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడం జరిగినది. రక్షణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత మరియు రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని జీరో హాం ( ప్రమాద రహిత) తో పనిచేయాలని తెలియజేశారు.అనంతరం ఇల్లందు ఏరియా సేఫ్టీ అధికారి ఎం.డి జాకీర్ హుస్సేన్ గత 16వ రక్షణ సమావేశ మినిట్స్ పై , ఏరియాలో రక్షణపై తీసుకుంటున్న చర్యల గురించి, ప్రమాదాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడం జరిగినది. అనంతరం యూనియన్ ప్రతినిధులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ లు, అన్ని గనుల మేనేజర్లు, రక్షణ అధికారులు రక్షణ పై చర్చించారు.అనంతరం డిజిఎంఎస్ అధికారులు, డిడిఎంఎస్ మాట్లాడుతూ గనుల్లో తీసుకుంటున్న రక్షణ చర్యలపై చర్చించి, గనుల్లో ప్రమాదాల నియంత్రణకు సింగరేణి యాజమాన్యం తగిన చర్యలు చేపట్టాలని తెలియజేశారు అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేసినందుకు కొత్తగూడెం,ఇల్లందు ఏరియా వారిని అభినందించారు, ఇదే స్ఫూర్తితో రానున్న ఆర్థిక సంవత్సరంలో కూడా రక్షణను ఇంకా మెరుగుపరచుకొని రక్షణతో కూడిన ఉత్పతి చేయాలని తగు సూచనలు, సలహాలు ఇవ్వటం జరిగింది.కొత్తగూడెం, ఇల్లందు ఏరియాలలోని అన్ని యూనియన్ ప్రతినిధులు, అన్ని గనుల ఏజెంట్లు మరియు ప్రాజెక్టు ఆఫీసర్స్, శాఖధిపతులు, మేనేజర్లు, ప్రాజెక్ట్ ఇంజనీర్లు, గ్రూపు ఇంజనీర్స్, రక్షణ అధికారులు, పిట్ ఇంజనీర్స్, ఏరియా ఎలక్ట్రికల్ సేఫ్టీ అధికారులు వర్క్ మైన్ ఇన్స్పెక్టర్స్, అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు ప్రతినిధులు, హయూనియన్ నాయకులు గనుల యొక్క పనితీరు, రక్షణపై తీసుకుంటున్న జాగ్రత్తలపై వివరించారు.ఈ కార్యక్రమంలో ఉమేష్ మధుకర్ రావు సవార్కర్ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, (మైనింగ్) ఎస్. ఆనంద్ వెల్ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, (ఎలక్ట్రికల్) హైదరాబాద్, చింతల శ్రీనివాస్ జిఎం (సేఫ్టీ), పి. సనత్ కుమార్ డిడిఎంఎస్ (మైనింగ్), కమలేష్ కుమార్ వర్మడిడిఎంఎస్ (మైనింగ్), దిలీప్ కుమార్ డిడిఎంఎస్ (మెకానికల్),ఎస్.కె. నాగుల మీరా డిడిఎంఎస్ (ఈఎల్ఈ), అంకిత్ సింగ్ డిడిఎంఎస్ ( మెకానికల్), ఎం. షాలేం రాజు, జిఎం కొత్తగూడెం ఏరియా, వి. కృష్ణయ్య, జిఎం ఇల్లందు ఏరియా, ఏరియా రక్షణాధికారి ఏం. వెంకటేశ్వరరావు కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జే. గట్టయ్య, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఇల్లందు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎండి. నజీర్, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ జే. వెంకటేశ్వర్లు, కార్పొరేట్ నుండి ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రటరీ వి. వెంకటేశ్వర రావు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ పీతాంబర్ రావు, ఏరియా అధికారుల సంఘం ప్రెసిడెంట్ కొత్తగూడెం ఏరియా ఎం.వి నరసింహారావు, కార్పొరేట్ ఎస్.వెంకటాచారి, ఇల్లందు ఏరియా ఏజి. శివప్రసాద్, జిఎం (సేఫ్టీ) కొత్తగూడెం రీజియన్ కే.జి.తివారి, జిఎం (ఈ, ఎం) సెంట్రల్ వర్క్ షాప్ ఎన్. దామోదర రావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్, ఎస్ ఓ టు జిఎం జీవీ కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ప్రాజెక్ట్ ఆఫీసర్ జీకే ఓసి ఎం. శ్రీ రమేష్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జేవిఆర్ ఓసి ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్, డిజిఎం ( పర్సనల్) జి.వెంకట మోహన్ రావు, అన్ని గనుల వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ కాంట్రాక్ట్ రిప్రజెంటేటివ్స్, అన్ని యూనియన్ ప్రతినిధులు, అన్ని గనుల ఏజెంట్లు మరియు ప్రాజెక్టు ఆఫీసర్స్, శాఖధిపతులు, మేనేజర్లు, ప్రాజెక్ట్ ఇంజనీర్లు, గ్రూపు ఇంజనీర్స్, రక్షణ అధికారులు, పిట్ ఇంజనీర్స్, ఏరియా స్టక్షర్ కమిటీ సభ్యులు, అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు ప్రతినిధులు, హయూనియన్ నాయకులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన పవర్ ట్రాన్స్ఫార్మర్‌ను ప్రారంభించిన జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్




**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్)-** మండలపరిధిలోని 33/11 కేవి లింగాలపల్లి సబ్ స్టేషన్‌లో 8ఎంవిఏ నూతన పవర్ ట్రాన్స్ఫార్మర్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ మహేందర్ గురువారం ప్రారంభించారు. విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా అందించే ప్రయత్నంలో భాగంగా 33/11 కేవి లింగాలపల్లి సబ్ స్టేషన్‌లో 5 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ కెపాసిటీని రూ 1.2 కోటి ఖర్చుతో 8 ఎంవిఏ కెపాసిటీగా మార్చడం జరిగింది.ఈ సబ్ స్టేషన్ ద్వారా దమ్మపేట మండలం లో గల జమేదార్ బంజర , గోపాలపురం, మల్లారం , అప్పారావుపేట, లింగాలపపల్లి గ్రామలలో గల విద్యుత్ వినియోగదారులకు మరియు రైతులకు నాణ్యమైన, నిరంతరమైన విద్యుత్ అందించడానికి ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమం లో డి ఈ లు నందయ్య, బి .వెంకటేశ్వర్లు, ఏడిఈ లు వెంకటరత్నం రాంబాబు ఏ ఈ రమేష్ బాబు, విద్యుత్ సిబ్బంది తదితదరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక సదుపాయాలకు ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలి

### విద్యా శాఖ మంత్రి ని వెంటనే కేటాయించాలి

### విద్యార్థులకు ఉచిత బస్ పాస్ లు ఇవ్వాలి

### జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్




**భద్రాచలం సూర్య( మేజర్ న్యూస్)-** ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక సదుపాయాల కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పై ఎప్పటికప్పుడు రీవ్యు చేసేందుకు రాష్ట్రంలో ముఖ్యమైన శాఖ కు నేటికీ విద్యా శాఖ మంత్రి ని కేటాయించపోవాడం సిగ్గుచేటునని హెద్దేవా చేశారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ను బలోపేతం చేసేందుకు విద్యా రంగం పై సమీక్షించెందుకు విద్యా శాఖకు మంత్రి ని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అతి ముఖ్యమైన శాఖలో విద్యా శాఖ ఒకటి అటువంటి విద్యా శాఖ కు మంత్రి లేకపోవడంతో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ గాడి తప్పుతుందని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యా శాఖ మంత్రిని కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దూర ప్రాంతాల నుండి బస్సులో వచ్చే విద్యార్థులకు ఉచితంగా బస్సు పాసులు అందించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టిచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగం లో నెలకొన్న విద్యా రంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో జిల్లా స్థాయి అధికారుల ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రంజిత్ సంతోష్ సతీష్ ప్రభాస్ ఉమా పద్మావతి శ్రీలక్ష్మి జస్మిక జ్ఞాతిక సుధారాణి సానియా తదితరులు పాల్గొన్నారు.

# అపర భగీరథ.. నిన్ను మరవదు ఈ గడ్డ

-కర్షకుడి కలను నెరవేర్చిన తుమ్మల
-జలసిరులు సంతరించుకున్న సీతారామ
-విజయవంతమైన తుమ్మల మానస పుత్రిక

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్ :-**

పల్లెలు అయిన- పట్టణమైన,వాగైన-వంకైనా, కలవర్టుల నుండి పవర్ ప్రాజెక్టువరకు,గల్లి రోడ్ల నుండి జాతీయ రహదారుల వరకు,చెక్ డ్యాం ల నుండి సాగునీటి ప్రాజెక్టుల వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆయన చేసిన అభివృద్ధి సజీవం.నందమూరి తారకరామారావు హయం నుండి ఏనుముల రేవంత్ రెడ్డి జమాన దాకా తాను నమ్మిన సిద్ధాంతం,ఇచ్చిన మాట కోసం నిజాయితీయే ప్రాణంగా,నిబద్ధతే ఆయుధంగా,రాజకీయం చేస్తున్న అభినవ సిద్ధాంతకర్త ఆయన.అభివృద్ధి నీ అడ్రస్ ఎక్కడ అంటే ఆయన గుండెను చూపెడుతుంది.అవినీతి నీ పయనం ఏటూ అని అడిగితే ఆయన లేని,రాని చోటు ఏదైనా ఉంటే చెప్పమంటుంది.స్వార్థం ఆయన గడప తొక్కాలంటే భయపడుతుంది.అక్రమాలు ఆయన పేరు వింటేనే ఆమడ దూరం నుంచే పరిగెత్తుతాయి.ఆయన పాలనలో కమిషన్లు ఊసు ఉండదు.తను తప్పు చేయడు,తన చుట్టూ ఉండే వారికి ఆ అవకాశం కూడా కల్పించడు.నాలుగు దశాబ్దాల ఆయన రాజకీయ జీవితం ఒక తెరిచిన పుస్తకం.జిల్లాలో తలపండిన కొంతమంది కమ్యూనిస్టు నేతలు సైతం ఆయన సహనానికి సలాం చేస్తారు.రైతులకు ఆయన అంటే ప్రాణం.పార్టీలకతీతంగా ప్రజలు మెచ్చిన ప్రజా నాయకుడు ఆయన.ఒక్క మాటలో చెప్పాలంటే నేటి రాజకీయ వ్యవస్థలో ఆయనొక లెజెండరీ లీడర్.ఆయనే నూతన ఖమ్మం రూపశిల్పి,అపర భగీరథుడు,అభివృద్ధి ప్రదాత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.ఆర్థిక సంబంధాలతో కూడిన నేటి రాజకీయ వ్యవస్థలో అభివృద్ధినే తన ఆయుధంగా చేసుకుని నాలుగు దశబ్దాల ఆయన రాజకీయ జీవితంలో అవినీతి మచ్చ అంటూ మచ్చుకైనా లేకుండా,తనకు రాజకీయ ప్రసాదాన్ని అందించిన పార్టీని ఒంటి చేత్తో మూడు దశాబ్దాల పాటు నడిపించిన రాజకీయ దురంధరుడు తుమ్మల నాగేశ్వరరావు.జనమే తన బలంగా,అభివృద్ధినే తనకు అలంకరణంగా చేసుకొని ముందుకు సాగుతూ కంటి చూపుతో రాష్ట్ర రాజకీయాలను శాసించిన నాయకుడు తుమ్మల నాగేశ్వరరావు.కమ్యూనిస్టు పార్టీలు బలంగా ఉన్న రోజుల్లోనే విప్లవ సంఘాలు వీరవిహారం చేసినా,మంత్రిగా ఉండి కూడా తన రాజ నీతిజ్ఞతతో ఇతర పార్టీ నేతలకు స్వేచ్ఛను ఇచ్చిన నేత తుమ్మల నాగేశ్వరరావు.ఖమ్మం నియోజకవర్గ ప్రజల దశాబ్దాల స్వప్నమైన అయినా "మంచుకొండ ఎత్తిపోతల పథకము" ద్వారా సాగునీటిని అందించాడు.దశాబ్దాల తరబడి కరువుతో అల్లాడుతు ఎటు చూసినా బీడు బారిన భూములు,ఎండిన చెరువులతో పట్టేడు అన్నం కాదు కదా కనీసం పశుగ్రాసం కూడా కరువైన రోజుల్లో ఎన్నో అవాంతరాలను సైతం ఎదుర్కొని బేతుపల్లి మిగులు జలాలను ఎన్టీఆర్ కెనాల్ ద్వారా సుమారు 56 చెరువులకు నీళ్లు అందించి అన్నదాతలకు ఆకలి తీర్చిన నేత తుమ్మల.మారుమూల గ్రామాలకు సైతం రోడ్లు నిర్మాణం చేసినవాడు,కరెంటు తెచ్చినవాడు,ప్రతి ఊర్లో బడి,పశువులకు దావకాన, రైతుల కోసం గోడౌన్లు కట్టించిన వాడు తుమ్మల నాగేశ్వరరావు.నాటి నుండి నేటి వరకు అభివృద్ధి విషయంలో తుమ్మల పేరు లేని శిలాఫలకం లేని గ్రామం లేదు.అభివృద్ధి అంటే తుమ్మల.చెరిపితే చెరిగేది కాదు చరిత్ర.చరిత్ర తెలుసుకోవాలన్న,తుమ్మల చేసిన అభివృద్ధి తెలియాలి అన్న నీవు నడిచే రోడ్డునడగు,నీ పంట పొలంలో పారే నీళ్లనడుగు,నీ ఇంట్లో ప్రసరించే విద్యుత్తు వెలుగులను అడుగు,నీకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను అడుగు,నీకు విద్య నేర్పిన పంతులను అడుగు ఆయన చేసిన అభివృద్ధి ఏంటో తెలుస్తుంది.నేడు కొంతమంది రాజకీయ నాయకుల లెక్క ఆయన ఆరోజే ఆలోచించి రాజకీయం చేసి ఉంటే, జిల్లాలో ఇంతమంది నాయకులు పుట్టుకొచ్చేవారా? ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పాలించిన జలగం వెంగళరావు నియోజకవర్గంలో పుట్టి, స్వతహాగా కష్టపడి పైకి వచ్చి, నీతిగా నిజాయితీగా అభివృద్ధి తన లక్ష్యంగా భావించి ముందుకెళ్తాడు కాబట్టి పాలేరు ప్రజల మూడు దశాబ్దాల కలైన భక్త రామదాసుని 9 నెలల్లో పూర్తిచేసి రైతుల పంట పొలాలకు నీరు అందించిన ఘనత తుమ్మలది.సత్తుపల్లి నియోజకవర్గం లో కల్లూరు నుండి రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన ఊటుకూరు వరకు డబల్ రోడ్డును నిర్మించడమే కాకుండా గ్రీన్ ఫీల్డ్ హైవేకూ





నియోజకవర్గంలో రెండు చోట్ల కట్ పాయింట్లు మంజూరు చేయించి రాజకీయ బిక్ష పెట్టిన సత్తుపల్లి నియోజకవర్గం రుణం తీర్చుకున్నాడు.అప్పటివరకు సుమారు 15 లక్షలు రూపాయలు విలువ చేసే ఎకరం భూమి విలువ ఆయన రాకతో రెండు నుంచి మూడు ఇంతలు పెరిగింది.

తాను పుట్టిన జిల్లాకు నీటి కష్టం అంటే ఏమిటో తెలియకూడదు అని ఎన్నో ఆటంకాలు ఎదురైనా పది లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా 17 వేల కోట్ల అంచనా తో సీతారామ ప్రాజెక్టును శరవేగంగా పూర్తి చేయిస్తూ అశ్వాపురం మండలంలోని బీజీ కొత్తూరులో మోటార్లను ఆన్ చేసి ఉప్పొంగిన గోదావరి జలాల పరవల్లను చూసి భూమిని ముద్దాడిన రైతు బాంధవుడు మన తుమ్మల. గోదావరి జలాలతో జిల్లా ప్రజల కాళ్లు కడిగి ఎన్నో కుటుంబాల్లో ఆనందం నింపబోతున్న అపర భగీరథుడు మన తుమ్మల.కష్టం వచ్చినప్పుడు కంటికి కనిపించి కవర్లు అందించే నాయకుడు కాదు అతను,బావితరాల భవిష్యత్తుకు భరోసా కల్పించిన నేత అతను.నేడు సీతారామ ప్రాజెక్టు లిఫ్ట్ మోటర్ ఆన్ అవ్వడంతో రాజీవ్ కెనాల్ ద్వారా గోదారమ్మ వైరా రిజర్వాయర్కు పరవళ్ళు తొక్కగా అక్కడి నుంచి సాగరాయకట్టుకు గోదావరి జలాలు చేరిన శుభ సందర్భాన తుమ్మల కృషిని రైతన్నలు గుర్తు చేసుకున్నారు.పదవులు అనేవి ప్రజా సేవ కోసం తప్ప,ఆడంబరాల కోసం కాదని తన చేతల్లో చూపించిన తుమ్మలను కర్షకుడి కష్టాలను తీర్చడానికి కంటికి కనిపించే కర్షక దేవుడు అని ప్రజలు అంటున్నారు.అందుకే "ఓ అపర భగీరథుడా... నిన్ను మరవదు ఈ గడ్డ" అంటూ రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# వచ్చిందమ్మా.. గోదారమ్మ....

- పలించిన అపర "భగీరధుడు" "తుమ్మల" కృషి
- పెనుబల్లి కి గోదావరి జలాల రాక...
- సంబరాలలో రైతన్నలు







**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్..**

గోదావరి జలాల రాకతో పెనుబల్లి మండల రైతులు ఆనందంతో తడిసి ముద్దయ్యారు. పెనుబల్లి మండలం పాత కారాయి గూడెంలో గోదారి రాకతో గోదావరి జలాలలో స్నానాలు చేసి కేరింతలు కొట్టారు. పసుపు, కుంకుమ పుష్పాలతో హారతులు ఇచ్చి గోదారమ్మకు స్వాగతం పలికారు. పెనుపల్లి మండలానికి సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటితో సత్తుపల్లి నియోజకవర్గ రైతుల కాళ్లు కడుగుతానన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ బుధవారం గోదావరి జలాలను పారించారు. మండలానికి గోదావరి నీళ్లు అందించి మంత్రి తుమ్మల అపర భగీరథుడనే నామాన్ని సార్ధకత చేసుకున్నారు. గోదావరి జలాల రాకతో పెనుబల్లి మండల రైతులు సంబరాలు చేసుకున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో జూన్, జూలై నెలలో రైతన్నలు దుక్కులు దున్ని పొలాన్ని సిద్ధం చేసి నారుమల్లు పోశారు. రుతుపవనాలు ముఖం చాటేయడంతో వర్షాలు



కురవక పోసిన నారుమల్లు ఎండిపోతున్న తరుణంలో గోదావరి జలాలు రాకతో నారు ముళ్ళు బతికి పంటలు పండుతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. సాగర్ కాలంలో ప్రవహిస్తున్న గోదావరి జలాల్లో రైతన్నలు కేరింతల కొడుతూ జలకాలాడుతూ అనంతపార్వస్యంతో మునిగి తేలారు.

## గొర్రిముచ్చు కాంతమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించిన ఏం ఎల్ ఏ రాందాస్



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

మండల పరిధిలోని చిన్నగోపతి గ్రామానికి చెందిన గొరిముచ్చు కాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలిసిన వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఆమె కు అయిదుగురు కుమారులు ఒక కుమార్తె ను ఎమ్మెల్యే పరామర్శించి ధైర్యం ఉండాలి లని కోరారు. కాంగ్రెస్ పార్టీ విధేయులుగా వున్న గురుముచ్చు. దానయ్య, జాన్ మార్క్, ప్రసాద్, కాంతయ్య, కనకయ్య అన్నదమ్ములను ఓదార్చి, కుటుంబానికి సంతాప, సానుభూతిని వ్యక్తం చేస్తూ అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నివాళులర్పించిన వారిలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వల దుర్గాప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి నూతి సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, సూరంపల్లి రామారావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, రాంపూర్ రోశయ్య, కమటాల రేణుక, పొట్లపల్లి శ్రీనివాసరావు, సవల.ముత్తయ్య, కొట్టే రాజశేఖర్, జిల్లా మహేష్,రొంటే సాంబయ్య, కొట్టేయాదమని పాల్గొని ఆమె కాంతమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు.

## జగదీష్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు మానుకోండి


### -మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు యాసా ఫైర్



కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూలై 16 :: పదవి లో ఉన్నప్పుడు చేపట్టిన సంస్కరణలు నిర్ణయాలతో పది మందికి మేలు జరగాలని కోరుకునే వ్యక్తి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అని యాసా శ్రీకాంత్ అన్నారు అలాంటి వ్యక్తి వ్యక్తి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీష్ రెడ్డి వ్యాఖ్యలు తీవ్రంగా ఆయన ఖండించారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎదుగుదల చూసి ఓర్వలేక చేస్తున్న జగదీశ్ రెడ్డి నువ్వు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు పొంగులేటి చరిష్మా ఏంటో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని నిత్యం ప్రజలతో మమేకమయ్యే మంత్రి పై నిందలు వేస్తారా పొంగులేటి శ్రీనన్న పై మరోసారి ఎలాంటి వ్యాఖ్యలు చేసిన ఊరుకునేది లేదని తీవ్రంగ ఆయన ఖండించారు.

## సింగరేణి సితారంపురం గ్రామంలో మాస్టర్స్ మీటింగ్లో కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మేలిసి ఉండాలి.. పాస్టర్ బాబురావు

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి మండల పాస్టర్స్ మీటింగ్ జరిగినది ఏసుక్రీస్తు ప్రార్థనా మందిరం సీతారాంపురం బాబురావు ఆధ్వర్యంలో బుధవారం 16 తారీకున జరిగిన మీటింగ్ దేశం కొరకు ప్రజలందరి క్షేమంగా ఉండాలని మంచి పరిపాలన జరగాలని అందరూ ఐకమత్యం కలిగి ఉండాలని కులమత బేధములు లేకుండా సహోదర భావము కలిగి ఉండాలని బుదవారం మండల సేవకులు అందరూ కూడుకున్నారు వర్షాల కొరకు ప్రార్థనలు చేశారు రైతులు బాగుంటేనే మనమందరము బాగుంటాము దేవుడు రైతులను కనికరించి మంచి వర్షాలు కురిసి మంచి పంటలు పండాలని అందరూ ఆశిస్తున్నారు ఈ మీటింగ్ లో పాల్గొని ప్రతి ఒక్కరూ క్షేమంగా ఉండాలి. భారతదేశము మన మాతృభూమి మనం భారతీయులం మనమందరము ఐక్య మత్యం కలిగి నడుచుకోవాలి. ఇబ్బందులో ఉన్న వారిని కష్టములో ఉన్న వారిని ఆదుకోవడం మంచిది దేవుడు చెప్పింది అలాంటి వారిని ఆదుకోమని బైబిల్ సూక్తులు తెలియజేస్తాయి. దాన్నిబట్టి సేవకులు జాలి ప్రేమ కరుణ కలిగి నడుచుకుంటున్నారు అనాథలకు పేదలకు దిక్కులేని వారిని ఆదరించమని బైబిల్ గ్రంథము చెప్పుచున్నది.దాని ప్రకారముగా సేవకులు అందరూ నడవాలని మా యొక్క ప్రార్థనలు ఫెలోషిప్ అధ్యక్షులు తన్నీరు మధుసూదన్ రావు మండల ప్రెసిడెంట్ ప్రేమ్ సాగర్,మండల సెక్రెటరీ విలియం కేరి గౌరవ అధ్యక్షులు పాల్ రాజ్ గారు భక్త సింగ్ సాల్మన్ కమలాకర్ లాజరు ప్రసాద్ స్టీఫెన్ పాల్ గారు సుదర్శన్ జాయింట్ సెక్రెటరీ జాన్ ప్రకాష్ సువర్ణ రాజు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా 23వ మహాసభలను జయప్రదం చేయండి

### - తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడు మిడకంటి చిన వెంకట్ రెడ్డి



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : ఈ నెల 19,20 తేదీలలో జరగనున్న ఖమ్మం జిల్లా 23వ మహాసభలు జయప్రదం చేయాలని, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడు మిడకంటి చిన్న వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డులో గల సిపిఐ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మధిరలోని రెడ్డి గార్డెన్స్ లో ఉదయం 9 గంటలకు ప్రారంభం కానున్నాయన్నారు.ప్రతినిధులలో పురుషులు ఎర్ర చొక్కా, మహిళలు ఎర్ర చీరను ధరించుకుని హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, సహాయ కార్యదర్శి ఉన్నం రంగారావు, చెరుకుపల్లి భాస్కర్, సిపిఐ నాయకులు దండి రంగారావు వెంపటి సురేందర్, పొన్నెకంటి రామకృష్ణ , బద్దెల మల్లయ్య ,అబూబకర్ ,వడ్లకుంట వీరబాబు, యువజన సంఘం సభ్యులు రెబ్బగొండ్ల గోపి , రంజిత్ ,కొక్కు రిత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## 23 వ సిపిఐ జిల్లా మహాసభలకు ఏర్పాట్ల పూర్తి


### -సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు

మధిర సూర్య మేజర్ న్యూస్



మధిర పట్టణం రెడ్డి గార్డెన్ లో ఈనెల 19,20 తేదీల్లో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఖమ్మం జిల్లా 23వ జిల్లా మహాసభలకు మధిర పట్టణం ముస్తాబైంది.పార్టీ జిల్లా మహాసభల్లో భాగంగా సభను జయప్రదం చేయాలని బుధవారం పార్టీ శ్రేణులు మధిర పరిధిలోని ఆత్కూరు రింగ్ సర్కిల్ ఏరియా నుండి అంబేద్కర్ సెంటర్ వరకు జెండాలు, తోరణాలు,ఫ్లెక్సీలతో నగరాన్ని ముస్తాబు చేశారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు మాట్లాడుతూ, జిల్లా మహాసభలకు సంబంధించి గత వారం రోజులుగా పార్టీ కార్యకర్తలతో కలిసి ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు.దేశ ప్రజల సామాజిక,రాజకీయ,ఆర్థిక హక్కుల కోసం వందేళ్లుగా సుదీర్ఘమైన పోరాటాలను నడిపించిన సీపీఐ వందేళ్ళ స్ఫూర్తితో ఖమ్మం జిల్లా మహాసభలను జయప్రదం చేయడం కోసం పార్టీ శ్రేణులు సన్నద్ధమయ్యారు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ బోనకల్లు మండల కార్యదర్శి యంగల ఆనందరావు,జిల్లా నాయకులు ఎంఏ రహీం, తలారి రమేష్,జిల్లా బ్రహ్మం, అన్నవరపు సత్యనారాయణ,రంగు నాగ కృష్ణ,కొండూరి నాగేశ్వరరావు,మల్లారం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దారెల్లికృష్ణవేణి "దశదిన" కార్యక్రమంలో పాల్గొన్న:- కొండ బాల, లింగాల కమల్ రాజ్



వైరా సూర్య మేజర్ న్యూస్:-

వైరా మున్సిపాలిటీ ఐదో వార్డ్ లోని దారెల్లి కృష్ణవేణి "దశదిన" కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు.ఖమ్మం జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు.వైరా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్రావు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కట్టాకృష్ణార్జునరావు.మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు.టౌన్ నాయకులు డాక్టర్ కోటయ్య.ఏదునూరు శ్రీను, బోసు, షేక్ సైదా అడుసుమల్లి.బోసుబాబు.తదితరులుపాల్గొన్నారు.

## కామంచికల్ రోడ్డు సమస్యను పరిష్కరించాలి

### -బి.జే.పి జిల్లా యువ నాయకులు వల్లాల రమేష్ ఆద్వర్యంలో నిరసన



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): ఖమ్మం బైపాస్ నుండి కామంచికల్ వెళ్లే రోడ్డు సమస్యను పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా యువ నాయకులు వల్లాల రమేష్ మాట్లాడుతూ మాకు తాత్కాలిక రోడ్డు మరమ్మత్తులు కాదు శాశ్వతంగా రోడ్డు సమస్యను పరిష్కరించాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరైన ఈ రోడ్డు ఆ ప్రభుత్వం లో కూడా తాత్కాలికంగా మరమ్మత్తులు చేశారు కానీ శాశ్వత పరిష్కారం చూపించలేదు అని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాదిన్నర పూర్తి కావస్తున్నా ఈ ప్రభుత్వం పరిష్కారం చూపుతుందని ప్రజలు ఎదురుచూస్తున్న కానీ ఈ ప్రభుత్వం కూడా సగం పనులు మాత్రమే పూర్తిచేసి మిగతా పనులు పూర్తి చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మిగిలిన రోడ్డు సమస్యను పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నగరికంటి వీరభద్రం, మండల అధ్యక్షులు జాటోత్ మధు, ఏపూరి నాగేశ్వరరావు, నందూరి కిరణ్ కుమార్, గజ్జల శ్రీనివాస్ అంకర్ల వీరబాబు, కందుల శ్రీకృష్ణ, నల్లమాస శ్రీనివాస్, ములుగు చందు, లంకలపల్లి సాగర్, హీరలాల్, తదితర బీజేపీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## జులై 17న వైరాలో ఉమ్మడి ఖమ్మం జిల్లా గిరిజన సంఘం విస్తృతస్థాయి సమావేశం

### - హాజరవుతున్న సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ శ్రీరాం నాయక్



వైరా సూర్య మేజర్ న్యూస్:: తెలంగాణ గిరిజన సంఘం(టీజీయస్ )ఉమ్మడి ఖమ్మం జిల్లా విస్తృతస్థాయి సమావేశం జులై 17న శుక్రవారం వైరా పట్టణం బోడెపూడి భవన్ లో జరుగుతుందని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బానోత్ బాలాజీ భూక్యా వీరభద్రం తెలిపారు, గిరిజన సమస్యలు, విద్యా, వైద్యం, పోడు భూముల సమస్య, తండాలను రెవెన్యూ గ్రామాలుగా గుర్తించాలని, ఖమ్మం జిల్లా గిరిజన అభివృద్ధికి ఐటీడీఏ ఏర్పాటు, అనేక అంశాలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలకు వైరా సమావేశం లో రూప కల్పన చేస్తున్నట్లు వారు తెలిపారు, సమావేశం కు ముఖ్యఅతిథిగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ శ్రీరామ్ నాయక్ హాజరవుతున్నట్లు తెలిపారు, సమావేశానికి సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు, ముఖ్య కార్యకర్తలు ఆహ్వానితులు అందరూ సకాలంలో ఉదయం 10 గంటలకు చేరుకోవాలని వారు ఒక ప్రకటనలో కోరారు,

# భూమి కోసం భుక్తి కోసం అలుపెరగని పోరాటాలు

**-సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు.**
**-సీపీఐ మండల 9 వ మహాసభలు**



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)ది వంద సంవత్సరాల పోరాట చరిత్ర అని, బడుగు బలహీన వర్గాల ప్రజలకు కమ్యూనిస్టు పార్టీ ఆశాదీపమని భాగం హేమంతరావు అన్నారు. పెనుబల్లి మండల పరిధిలోని గట్టుగూడెం గ్రామం లో సీపీఐ పెనుబల్లి మండల 9వ మహాసభను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ మహా సభకు ముఖ్యఅతిథిగా భాగం హేమంతారావు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ఉత్సవాలు జరుపుకుంటుందని అన్నారు. పేదవాడి భూమికోసం భుక్తి కోసం అల్లుపెరగని పోరాటాలు చేసిందని తెలిపారు. పాలకపక్షాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిలదీస్తూ ప్రజా ఉద్యమాలు నిర్మించిందని గుర్తు చేశారు. సీపీఐ పార్టీ అనేక సంవత్సరాలుగా పోడు భూములపై చేసిన పోరాటాలు చేసిన ఫలితంగా హక్కులు సాధించామని ఇది సిపిఐ విజయమని పేర్కొన్నారు. అదేవిధంగా దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని గిరిజన చట్టాలను అటవీ చట్టాలను కార్మికుల చట్టాలను మార్పివేస్తూ పెట్టుబడిదారుల ప్రయోజనం కోసం పనిచేస్తుందని దుయ్యబట్టారు. ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను దారుణంగా కాల్చి చంపుతున్నారని ఇది చట్ట వ్యతిరేకమైనదని విమర్శించారు. గిరిజన ప్రాంతాల్లో ఉన్న మైనింగ్ ను అనుయాయులకు కట్టబెట్టడానికే అడవిలో విధ్వంసకాండ సృష్టిస్తున్నారని విమర్శించారు. ఈ సభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీగా అనేక సమస్యలపై పోరాడి ప్రజా సమస్యలను పరిష్కరించిందని అన్నారు. భవిష్యత్ ఉద్యమ బలోపేతానికి పార్టీ కార్యకర్తలంతా ఏకతాటిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 19, 20 వ తేదీల్లో మధిరలో ఖమ్మం జిల్లా మహాసభలు జరుగుతున్నాయని ఈ మహాసభ లో భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందించబడుతుందని ఈ మహాసభ జయప్రదానికి కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభకు పిఎసిఎస్ డైరెక్టర్ పద్దం జోగయ్య అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగు నరసింహారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, జిల్లా నాయకులు సీతామాలక్ష్మి మండల కార్యదర్శి కొమ్మినేని సుధాకర్ నాయకులు పొదిల భాస్కర్, తడికమళ్ళ యోబు, చిల్లి ముంత ముత్తారావు, సరియం నాగేశ్వరావు, పైద కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా సాటాలి..ఏం ఎల్ ఏ రాందాస్



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)

తోరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సంభందించిన మన అభ్యర్థులను గెలిపించాలని వైరా నియోజక వర్గ ఏం ఎల్ ఏ మాలోత్ రాందాస్ నాయక్ కార్యకర్తలను కోరారు.స్థానిక సంస్థల ఎన్నికలపై సన్నాక సమావేశాన్ని మండలంలోని అమ్మపాలెం గ్రామ%శీ%లో గల దర్గాస్థలి ప్రాంగణంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని బుధవారం ఏర్పాటు చేశారు.మండల పార్టీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్యతిథిగా పాల్గొన్న రాందాస్ నాయక్ మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారద్యంలో రాష్ట్రం అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతుందని రాష్ట్రాన్ని దోసుకున్న బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు గత పది సంవత్సరాలుగా చేసిన అభివృద్ధి చూపించాలని సవాల్ విసిరారు.ఆర్థికంగా ఇబ్బందులున్నా ఇచ్చిన మాటకు కట్టుబడి దశల వారీగా అభివృద్ధి చేస్తూ ప్రతినిత్యం ప్రజల సమస్యల పరిష్కారం కోసం తపిస్తున్నట్లు పేర్కొన్నారు.2లక్షల రైతు రుణమాఫీ,ఇందిరమ్మ ఇళ్లు, మహిళల కు ఉచిత బస్సు ప్రయాణం ప్రయాణం,రేషన్ కార్డులు,సన్నబియ్యం, ధాన్యానికి బోనస్,ఉచితంగా విద్యుత్ ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయని 10 సంవత్సరాలలో చేయని పని కేవలం 18 నెలల్లోనే అభివృద్ధి చేసి చూపిస్తున్నమన్నారు. అధికారంలో లేనప్పుడే మండలంలో బలంగా పోటీ చేసి స్థానిక ఎన్నికల్లో సర్పంచులు,ఎంపీటీసీ లను గెలిపించిన సంఘటన గుర్తు చేస్తూ జడ్పీటీసీ అతి తక్కువ ఓట్లతో ఓడిపోయామని ఈ సారి అలా కాకుండా మండల్ నాయకులు సమన్వయ కమిటీని వేసుకొని అదే విధంగా గ్రామాల్లో కూడా బూతు లెవల కమిటీలనీ ఏర్పాటు చేసి మండలంలో ఉన్న 27 పంచాయితీలు,15 ఎంపీటీసీలు,జడ్పీటీసీ నీ గెలిపించాలని కార్యకర్తలకు, మండల నాయకులను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వల దుర్గాప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి నూతి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మాజీ ఎంపీపీ గోసు మధు,మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు కోసూరు శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ చెరుకుమల్ల రవి,ఎస్కే మస్తాన్, ఈట్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సాయికుమార్ ,మాజీ సర్పంచ్ మూడు సురేష్, కమటాల రేణుక, జిల్లా మహేష్, బాలాజీ,మాజీ ఎంపీటీసీ సభ్యులు భానోత్ అనూష, గుండ్ల కోటేశ్వరరావు, చింతలపూడి నరసింహారావు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బొందయ్య, పొట్లపల్లి శ్రీనివాసరావు, మిట్టపల్లి శ్రీనివాసరావు, సవల ముత్తయ్య ు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు సహకరించాలి

**-మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు**



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు స్థానికులు సహకరించాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు కోరారు.మండలం లోని కట్టుకాచారం పాఠశాల విద్యార్థులకు బ్యాగ్లు పంపిణీ చేశారు. చేతన ఫౌండేషన్ మరియు స్థానిక పాఠశాల ఉపాధ్యాయుడు ఇటిక్యాల సురేష్ లు సంయుక్తంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగ్లను అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యులు అవుతున్నా చేతన ఫౌండేషన్ మరియు అలాగే స్థానిక పాఠశాల ఉపాధ్యాయుడు సురేష్ తనకెందుకులే అనుకోకుండా బ్యాగ్ల కొనుగోలుకు 50 శాతం అందించినందుకు ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వం కార్పోరేట్ స్థాయిలో బడులలో సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు.అదే విధంగా స్థానికులు కూడ భాగస్వామ్యులు కావాలని సూచించారు.అనంతరం ఎంఈఓ ను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు ఎం.సురేష్, నవీన్,రషీదు,డి సీతారామయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాందాస్,నారాయణ, సురేష్ కుమార్, పంచాయతి కార్యదర్శి కిషోర్,అంగన్వాడి టీచర్ పి కుమారి,భానుమతి,విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డుల పంపిణీ!



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్

ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ మధ్యాహ్నం ఒంటిగంటకు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అధ్యక్షతన సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ నందు రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణాల సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. పంచాయతీరాజ్ శాఖ మాత్యులు శ్రీమతి దానసరి అనసూయ గారు ( సీతక్క ) పార్లమెంట్ సభ్యులు పో రికబలరాం నాయక్ గారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి పేర్కొన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ అభిమానులు. లబ్ధిదారులు సకాలంలో హాజరు కావలసిందిగా ఆయన కోరారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం లో పి.ఆర్.టి.యు ముందుంటుంది

**-పి. ఆర్. టి. యు అర్బన్ మండల అధ్యక్షులు గుడిపూడి శ్రీనివాస రావు**



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో పిఆర్టియు ఎల్లప్పుడూ ముందు ఉంటుందని పి.ఆర్.టి.యు. అర్బన్ మండల అధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు రావు,ప్రధాన కార్యదర్శి బి రవికిరణ్ పేర్కొన్నారు. ఖమ్మం అర్బన్ మండలం లో బుధవారం నాడు సభ్యత్వ నమోదు ,జనరల్ ఫండ్ క్యాంపియన్ లో భాగంగా బాలాజీ నగర్, కైకొండాయగూడెం ,పాండురంగాపురం, బల్లేపల్లి, పుట్టకోట, కొత్త గూడెం,పాఠశాలలను సందర్శించడం జరిగింది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయులకు సంబంధించిన మెడికల్ బిల్లులు ,సరెండర్ లీవ్ బిల్లులు ,జిపిఎఫ్, శాలరీ బిల్లులు వెంటనే విడుదల చేయాలని అదేవిధంగా పెండింగ్లో ఉన్న డి ఏ లను వెంటనే మంజూరు చేయాలని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయుల ప్రమోషన్ షెడ్యూల్ ను వెంటనే విడుదల చేయాలని , బదిలీలతో కూడిన ప్రమోషన్లు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నాయకులు రమణ, నాగి రెడ్డి, ప్రసాద్ , శ్రీనివాసరావు , ఎన్ వెంకన్న, మలీదు రాములు, రంగారావు ఆదినారాయణ సాంబశివ రావు రామకృష్ణ అచ్యుత రావు ,మురళి క్రిష్ణ ,నవీన్ కుమార్ ,రాంబాబు , వెంకటకుమారి ,సునీత ,జయ,ధనలక్ష్మీ పాల్గొన్నారు

# పొంగులేటికి జగదీష్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి జడదీష్రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...రాష్ట్రం ను అభివృద్ధి పథంలో తీసుకెళ్తుంటే జగదీష్రెడ్డి కి తట్టుకోలేక పోతున్నారని అన్నారు.అక్కసుతో మంత్రిభమించి మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు.బహిరంగ క్షమాపణ చెప్పకోతే తగిన బుద్ది చెబుతామని హెచ్చరించారు.ఇందిరమ్మ ఇళ్ల మంజూరు లో అత్యంత పారదర్శకంగా వ్యవహరిస్తున్న మంత్రిని ఇష్టానుస్తారంగా మాట్లాడితే జగదీష్ రెడ్డి ని రాష్ట్రంలో తిరగనీయమని హెచ్చరించారు.ఈ విలేకర్ల సమావేశంలో నాయకులు కడియాల సరేష్,మారగాని అంజయ్య,గుండా బ్రహ్మం. చెరుకూరి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# కులమా... రాజకీయమా?

**- సొసైటీ అక్రమాలపై పెదవి విప్పని పార్టీలు**


**- రైతుల సమస్యను సైతం పక్కన పెట్టిన రాజకీయ పార్టీలు**

**-కన్ఫ్యూజన్లో కాంగ్రెస్ పార్టీ నేతలు**

**-మౌనం వీడని కమ్యూనిస్టులు, -దరహాసంతో బిఆర్ఎస్ నేతలు**

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**

ఊరంతా ఒక దారి అయితే ఉలిపి కట్టది మరోదారి అన్నట్టుంది మండల పార్టీ మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలోని రాజకీయ పార్టీల తీరు.రాష్ట్రంలో ఏ ఒక్క గ్రామంలో లేని విచిత్రమైన రాజకీయ పరిస్థితి కుర్నవల్లి గ్రామ రైతులు ఎదుర్కొంటున్నారు.పాలక పక్షం, ప్రధాన ప్రతిపక్ష పార్టీల పెద్దలు పరోక్షంగా అంటకాగుతున్నారు. కనీసం రైతులు సమస్య ఎదుర్కొంటున్నప్పుడు సైతం ఈ గ్రామంలో ఏ రాజకీయ పార్టీ పెద్దలు ఎవరితో దోస్తీ చేస్తున్నారు అనేది గ్రామస్తులకు సైతం అర్థం కాని ప్రశ్న.రాష్ట్రంలో చిన్న,పెద్ద సమస్య అని తేడా లేకుండా నిత్యం ప్రజల పక్షాన పోరాడే కమ్యూనిస్టులు సైతం ఈ గ్రామంలో మౌనం వహించిన వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు.వివరాల్లోకి వెళితే పూర్తిగా వ్యవసాయం మీద ఆధారపడిన కుర్నవల్లి గ్రామంలో ఉన్న ప్రాథమిక సహకార సంఘంలో రైతుల పండించిన ధాన్యం కొనుగోలు విషయంలో, అనర్హులకు రుణాలు మంజూరు విషయంలో, రైస్ మిల్లు నిర్మాణ విషయంలో అనేక అవినీతి అక్రమాలు జరిగాయని పలు పత్రికలలో ఆధారాలతో ప్రచురితమవటమే కాకుండా, కొంతమంది పాలకవర్గ సభ్యులతో కలిసి రైతులు ఫిర్యాదు చేయగా జిల్లా సహకార సంఘం అధికారులు విచారణ చేపట్టారు. ఈ విచారణలో సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్ రెడ్డి, సొసైటీ సీఈఓ ఒగ్గు నరసింహారెడ్డి సంయుక్తంగా నేనే రాజు నేనే మంత్రి అనే విధంగా వ్యవహరించి ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకొని అవినీతికి పాల్పడ్డారని, మీరు సంయుక్తంగా ఒక కోటి ఆరు లక్షలకు పైగా రికవరీ చేయాలని రిపోర్టులో పేర్కొంది.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలలో ఏ ఒక్క అవకాశం దొరికిన నానా రాద్ధాంతం చేసే ప్రతిపక్ష పార్టీ నేతలు చేస్తుంటే,కుర్నవల్లి గ్రామంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన మాజీ శాసనసభ్యుడు సండ్రా వెంకట వీరయ్య అనుచరుడు, ప్రస్తుత శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ను ఓడించటానికి ఆర్థికంగా,సామాజికంగా తన శాయశక్తులా చివరిదాకా కృషిచేసిన అయిలూరి ప్రదీప్ రెడ్డి సొసైటీ విషయంలో అక్రమాలకు పాల్పడ్డాడని




జిల్లా అధికారులు రిపోర్ట్ ఇచ్చిన గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ పెద్దలు మాత్రం నోరు విప్పగా పోగా,చైర్మన్ కు సపోర్ట్ గా కాంగ్రెస్ నేతలు తమ పార్టీ రాష్ట్ర నాయకత్వం వద్దకు రాయబారాలు నడుపుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ పెద్దలు తమది రైతు ప్రభుత్వం అని, రైతుని రాజును చేయడమే తమ లక్ష్యమని ముందుకు సాగుతుంటే, గ్రామంలోని కొంతమంది కాంగ్రెస్ పార్టీ నేతలు మాత్రం అందుకు భిన్నంగా రైతుల కష్టాన్ని కాజేసిన అక్రమార్కులకు వంత పాడుతున్నారని రైతులంటున్నారు.అధికార పార్టీ పెద్దల తీరు ఇలా ఉంటే గ్రామంలో బలమైన రాజకీయ పార్టీలలో ఒకటైన సిపిఐఎం పార్టీకి నూతనంగా డివిజన్ కార్యదర్శిగా ఎన్నికైన సత్యనారాయణ రెడ్డిది ఇదే గ్రామం,రాష్ట్ర నాయకత్వంతో భారీ ప్రదర్శనతో మరోసారి తన బలాన్ని గ్రామంలో నిరూపించిన కమ్యూనిస్టు పార్టీ నేతలు,సొసైటీ అక్రమాలపై గతంలో పెద్ద ఎత్తున పోరాటం చేయడమే కాకుండా,రైతు సమస్యలపై మండల కేంద్రంలో సైతం ధర్నాలు చేసిన నాయకులు ప్రస్తుత పరిస్థితుల్లో అదే సొసైటీ పై జిల్లా అధికారులు విచారణ జరిపి అవినీతి జరిగిందని ధ్రువీకరించిన మౌనం వహించడం వెనక ఉన్న ఆంతర్యం ఏమిటో అర్థం కావట్లేదని రైతులు చర్చించుకుంటున్నారు.పోరాడాల్సిన ఈ రాజకీయ పార్టీ నేతల పరిస్థితి ఇలా ఉంటే గ్రామంలోని బిఆర్ఎస్ నేతలు వీళ్ళ మౌనాన్ని మరోలా అర్థం చేసుకొని దరహాసంతో సెటైర్లు వేసుకుంటున్నారు అని రైతులు అంటున్నారు.దీంతో కర్షకుని కష్టాన్ని కాజేసిన అక్రమాకులపై రాజకీయ పార్టీలు నేతలు చేస్తున్న ఊసరవెల్లి రాజకీయాలు చూస్తుంటే వీళ్లది కులమా.. రాజకీయమా అర్థం కావట్లేదు అని,ఇప్పటినుంచి అయినా రైతన్నలు అంతా ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని,తమ కష్టాన్ని కాజేసిన అక్రమార్కులను శిక్షించాలని జిల్లా కలెక్టర్ ని, మంత్రులను వేడుకుంటున్నారు.

# సింగరేణి మండలంలో స్థానిక ఎన్నికల్లో మన కాంగ్రెస్ పార్టీ సత్తా సాటాలి..

**-వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

**-మండలంలో 41 పంచాయతీలు గెలవాలి.. ఎమ్మెల్యే రామదాసు నాయక్**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**




సింగరేణి(కారేపల్లి జూలై 16)సింగరేణి మండలంలో అతి కొద్ది కాలంలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సంభందించిన మన అభ్యర్థులను గెలిపించాలని వైరా నియోజక వర్గ ఏంఎల్ఏ మాలోత్ రాందాస్ నాయక్ కార్యకర్తలను కోరారు.స్థానిక సంస్థల ఎన్నికలపై సన్నాక సమావేశాన్ని సింగరేణి మండలంలోని కార్యకర్తల సమావేశాన్ని బుధవారం ఏర్పాటు చేశారు.మండల పార్టీ అధ్యక్షతన తలారి చంద్రప్రకాష్ ఆద్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ముఖ్యతిథిగా పాల్గొన్న రాందాస్ నాయక్ మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారద్యంలో రాష్ట్రం అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతుందని రాష్ట్రాన్ని దోసుకున్న టీఆర్ఎస్ పార్టీ నాయకులు గత పది సంవత్సరాలుగా చేసిన అభివృద్ధి చూపించాలని సవాల్ విసిరారు.ఆర్థికంగా ఇబ్బందులున్నా ఇచ్చిన మాటకు కట్టుబడి దశల వారీగా అభివృద్ధి చేస్తూ ప్రతినిత్యం ప్రజల సమస్యల పరిష్కారం కోసం తపిస్తున్నట్లు పేర్కొన్నారు.2లక్షల రైతు రుణమాఫీ,ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రేషన్ కార్డులు,సన్నబియ్యం, ధాన్యానికి బోనస్,ఉచితంగా విద్యుత్ ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయని 10 సంవత్సరాలలో చేయని పని కేవలం 18 నెలల్లోనే అభివృద్ధి చేసి చూపిస్తున్నమన్నారు.అధికారంలో లేనప్పుడే మండలంలో బలంగా పోటీ చేసి స్థానిక ఎన్నికల్లో సర్పంచులు,ఎంపీటీసీలను గెలిపించిన సంఘటన గుర్తు చేస్తూ జడ్పీటీసీ అతి తక్కువ ఓట్లతో ఓడిపోయామని ఈ సారి అలా కాకుండా మండల్ నాయకులు సమన్వయ కమిటీని వేసుకొని అదే విధంగా గ్రామాల్లో కూడా బూతు లెవల కమిటీనీ ఏర్పాటు చేసి మండలంలో ఉన్న 41 పంచాయితీలు,16 యంపిటీలు జడ్పీటీసీ నీ గెలిపించాలని కార్యకర్తలకు,మండల నాయకులను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్,రాష్ట్ర కార్యదర్శి నూతి సత్యనారాయణ,జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,పగడాల మంజుల , సంతోష్,దేవులా డి శ్రీనివాసరావు,ఎన్ శ్రీనివాసరావు,ఎ ఐలయ్య, కడియాల సుధాకర్ రాష్ట్ర,జిల్లా,మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా ముగిసిన పాశుపతయాగం



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**


తెలంగాణ రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నిర్వహించబడుతున్న పాశుపత యాగం బుధవారం అత్యంత వైభవంగా మహా పూర్ణాహుతితో ముగిసింది ఇట్టి పూర్ణాహుతి కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల ఆచార్యులు పాల్గొని పూర్తి చేశారు. 33 జిల్లాల నుండి వేలాదిగా తరలి వచ్చి కార్యక్రమం విజయ వంతం చేశారు సుమారు 2000 మంది పైగా అర్చకులు పాల్గొని తెలంగాణా రాష్ట్రం అభివృద్ధిపథం లో కొనసాగాలని రాష్ట్రం లో ప్రథమ స్థానం లో నిలవాలని ఆకాంక్షిస్తూ ప్రభుత్వ పెద్దల ను వేలాది మంది అర్చకులు ఆశీర్వదించారు ముఖ్య అతిథిగా పాల్గొన్న సముద్రాల వేణుగోపాలచారి మాట్లాడుతూ ధూప దీప నైవేద్య అర్చకుల న్యాయమైన కోర్కెలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి అతి త్వరలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా నుండి అధ్యక్షులు మునగలేటి రమేష్ శర్మ కార్యదర్శి మరింగంటి భార్గవ చార్యులు కన్వీనర్ అన్నవజ్జుల ప్రసాద శర్మ యశ్వంత్ శర్మ నందుల ఉదయ్ శర్మ మట్టపల్లి మల్లికార్జున శర్మ ఇంగువ రామకృష్ణ శర్మ కురిమేటి రామ కృష్ణ శాస్త్రి నరేంద్ర చారి నాగేంద్ర చారీ ఇంగువ పూర్ణానంద శర్మ ఇంగువ సంగమేశ్వర ప్రసాద్ చిలక మర్రి స్వామి నాథన్ చిలుకూరి నాగమూర్తి , ఉమేష్ బాజీపేయి ,బుర్ర సుందర్ కుమార చార్యులు తెరల భాను ప్రసాద్ శర్మ ఇతర నాయకులు పాల్గొన్నారు

# సామాజిక జాతీయ సేవా అవార్డు గ్రహిత

**-బొడ్డు బాబురావు కు ఘన సన్మానం**

**-సేవలు మరింత విస్తృతంగా చేపట్టాలి**

**-అడిషనల్ డీసీపీ తేజావత్ రామదాసు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

సామాజిక సేవా జాతీయ అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు ను ఆదర్శంగా తీసుకోవాలని హైద్రాబాద్ అదనపు డీసీపీ (ట్రాఫిక్) తేజావత్ రామదాసు సూచించారు.మండలం కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో విద్యా సేవా మరియు,ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహిత బొడ్డు బాబురావు ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దివ్యాంగుడైన బాబురావు చేస్తున్న సేవలు ప్రశంసనీయం అన్నారు.52 సార్లు రక్తదానం చేసి అనేక మంది ప్రాణాలను కాపాడారని తెలిపారు. విద్యార్థులను గురుకులాలు,ఇతర పాఠశాలలో చేర్పించేందుకు స్వయంగా దగ్గర ఉండి ఏర్పాట్లు చేయటం,వారికి అవసరమైన సహాయం ను అందించటం నిజంగా ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.సేవా కార్యక్రమాలు చేయటానికి అంగ వైకల్యం అడ్డు కాదని నిరూపిస్తున్నారని అన్నారు.కరోనా సమయంలో పేదలకు నిత్యవసర సరుకులు వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ ఇతరత్రా సేవా కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. సేవలు మరింతగా చేపట్టి స్ఫూర్తిదాయకంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెల్లగొర్ల లింగస్వామి,నాగేశ్వరరావు, చిన్న కృష్ణయ్య,తేజవత్ బిక్షనాయక్,కొమ్ము రమా, తార పాల్గొన్నారు.